# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 73, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం -31 - మే - 2025


### రష్యా, చైనా, భారత్ కలిసి పనిచేయాల్సిన

## సమయం ఆసన్నమైంది

- రిక్ (రష్యా, ఇండియా, చైనా) ఫార్మాట్‌ను పునరుద్ధరించడానికి తాము ఆసక్తిగా ఉన్నాం

2



- ఉద్రిక్తత పరిస్థితులు పరిష్కరించుకునే దిశగా భారత్, చైనాలు ఒక అవగాహనకు వచ్చాయి
- ఈక్రమంలోనే రిక్ పునరుద్ధరణకు సమయం ఆసన్నమైందని నాకు అనిపిస్తోంది'

### ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై

## ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

- సూర్యాపేటలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల పర్యటన



- ప్రభుత్వమే చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తుంది
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ

### సీఏ కావాలనుకుని మంత్రి అయ్యాను: నాదెండ్ల మనోహర్

- సీఏ విద్యార్థుల జాతీయ సదస్సులో మంత్రి నాదెండ్ల ప్రసంగం



2లో

- రాజకీయ నాయకులకు సీఏలు, లాయర్ల అవసరం తప్పనిసరి అని వ్యాఖ్య
- త్వరలో ఏపీకి అంతర్జాతీయ కంపెనీలు రాబోతున్నాయన్న మంత్రి



2లో

## ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక

- వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుంది
- పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయి

### భాజపాలో భారాస విలీనం వద్దనే

## గళం వినిపించాల్సి వస్తోంది

హైదరాబాద్: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాను పూర్తిగా నిర్దోషినని, న్యాయస్థానం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, పార్టీని బీజేపీలో విలీనం చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. నేడు మంచిర్యాలలో పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కవితకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం



లేదని కవిత పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనే ఆలోచనను ఆమె తీవ్రంగా ఖండించారు. ఒకవేళ బీజేపీతో బీఆర్ఎస్ కలిస్తే, అది మద్యం కేసులో నేరాన్ని అంగీకరించినట్లే అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. పార్టీ తనను బహిష్కరిస్తుందని మిగతా..2లో

# మోదీ నాయకత్వం..

# దేశానికి ఓ ప్రధాన బలం

### ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఏపీ సీఎం చంద్రబాబు




- సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేం
- సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుంది
- సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలి
- పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయి

ఢిల్లీ: సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. మిగతా..2లో



### 'బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు

# కంటిమీద కునుకు లేదు

### బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ విలవిల్లాడింది

- ★ ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం యుద్ధం ఆపమని వేడుకుంది
- ★ పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం
- ★ భారత క్షిపణులు తమ లక్ష్యాలను ఛేదించాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకారం
- ★ ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభం



ఢిల్లీ: భారత బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు వారాలకు, నేడు కాన్పూర్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మిగతా..2లో



## మోదీపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

- పాక్‌తో యుద్ధ విరమణపై ప్రధాని మోదీని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ నాయకుల తీవ్ర ఆగ్రహం
- రఫేల్ గురించి మాట్లాడితే పిల్లలు నవ్వుతారని బీజేపీ వ్యాఖ్య

### ఆపరేషన్ సిందూర్

# ముగియలేదు.

### పాక్ మరోసారి వస్తే కోలుకునే అవకాశమివ్వం

- రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక
- ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి
- నౌకాదళ సముద్ర సంసిద్ధతను ప్రశంసించిన రాజ్‌నాథ్
- పాకిస్థాన్‌కు మరోసారి గట్టి హెచ్చరిక జారీ
- ఆపరేషన్ సిందూర్ ఆగలేదని, కేవలం విరామం ఇచ్చామని స్పష్టీకరణ



ఢిల్లీ: భారత నౌకాదళానికి చెందిన ప్రతిష్ఠాత్మక విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నౌకాదళ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత నౌకాదళం ప్రదర్శించిన అద్భుతమైన సముద్ర సంసిద్ధతను కొనియాడారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ, "శక్తిమంతమైన దాడులతో మిగతా..2లో

### డ్రగ్స్‌ను దూరం పెట్టినట్లే

## వాటినీ దూరం పెట్టండి

- కుల, మతాలతో మనసు పాడుచేసుకోవద్దని విద్యార్థులకు విజయ్ సూచన
- చెన్నైలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం
- ప్రజాస్వామ్య విలువలు పాటించాలని కుటుంబ సభ్యులకు చెప్పాలి
- అవినీతికి దూరంగా ఉండే వారికే ఓటు వేయాలని పిలుపు



తమిళనాడు: కులం, మతం వంటి అంశాలతో మనసులను కలుషితం చేసుకోవద్దని, వాటి ఆధారంగా జరిగే విభజనలను తిరస్కరించాలని తమిళగ వెట్రి కళగం (టీవీకే) మిగతా..2లో



2లో

## 7 వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం

ఐక్యరాజ్యసమితికి తీవ్ర ఆర్థిక కష్టాలు...

ఐటీకే కాదు, ఐక్యరాజ్యసమితికీ తప్పని లేఆఫ్స్

### ఎన్‌టీఆర్ భరోసా పథకం..

## 71,380 స్పౌజ్ పింఛన్ల మంజూరు

- కొత్త పింఛను మంజూరైన 71, 380 మందికి నెలకు రూ. 4 వేల చొప్పున పింఛన్
- జూన్ 12న రాష్ట్రవ్యాప్తంగా స్పౌజ్ పింఛన్ల పంపిణీ



అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల కింద వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్పౌజ్ కేటగిరీ కింద కొత్త పింఛన్లను మంజూరు చేసింది. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పథకంలో భాగంగా స్పౌజ్ కేటగిరీ కింద 71, 380 మందికి కొత్తగా పింఛన్లు అందించనున్నారు. సామాజిక భద్రత పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే... అతని భార్యకు ఆ తదుపరి నెల

# జూన్‌లోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తాం




అమరావతి: కడపలో జరిగిన మహానాడు అనంతరం శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో టెలీకాన ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... మహానాడు అద్భుతంగా జరిగిందని, విజయవంతం కావడంలో సహ కరించిన నేతలకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని చంద్రబాబు ప్రశంసించారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామంటూ హర్షం వ్యక్తం చేశారు. ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందన్నారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో...రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ఇక, ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని తెలిపారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదేనని చంద్రబాబు చెప్పారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో పాల్గొనాలన్నారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ఎన్‌టీఆర్ భరోసా పథకం.. 71,380 స్పౌజ్ పింఛన్ల మంజూరు

మొదటి పేజి తరువాయి

ఆ తదుపరి నెల నుంచే పింఛను అందించేలా స్పౌజ్ కేటగిరీని ప్రభుత్వం ఇప్పటికే ప్రవేశపెట్టింది. గతేడాది నవంబర్ 1 నుంచి దీన్ని అమల్లోకి తెచ్చింది. 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్య కాలానికి సంబంధించి స్పౌజ్ కేటగిరీలో పింఛన్లు పొందేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అందులో 71, 380 మందిని అర్హులుగా తేల్చింది. ఇప్పుడు కొత్త పింఛను మంజూరైన 71, 380 మందికి నెలకు రూ. 4 వేల చొప్పున పింఛన్లు ఇవ్వనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 12వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా వీటిని పంపిణీ చేయాలని నిర్ణయించింది. అర్హురాలైన మహిళ తన భర్త మరణ ధ్రువీకరణ పత్రం, తన ఆధార్ కార్డు వంటి పత్రాలతో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని సంప్రదించాలి. నెలాఖరులోపు ఈ వివరాలతో సంప్రదిస్తే వారికి మరుసటి నెలలో పింఛన్ సొమ్ము అందిస్తారు.

# మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం

మొదటి పేజి తరువాయి

పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు.

మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం

"ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చాను" అని చంద్రబాబు వివరించారు.

# 'బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు: ప్రధాని మోదీ




మొదటి పేజి తరువాయి

ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, "మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. "మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది" అని వెల్లడించారు. కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ 'సైనిక శక్తి'ని ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని ఉద్ఘాటించారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. "బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులను మిగిల్చింది" అని ఆయన పేర్కొన్నారు. భారత క్షిపణులు - మే 9, 10 తేదీల రాత్రులలో ప్రయోగించినవి - తమ దేశంలోని అనేక లక్ష్యాలను ఛేదించాయని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ధృవీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ బ్రహ్మోస్ గురించి ప్రస్తావించడం గమనార్హం. బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణుల దాడి పాక్ సైన్యాన్ని అప్రమత్తం చేసిందని అజర్‌బైజాన్‌లో షరీఫ్ వ్యాఖ్యానించారు. బ్రహ్మోస్ దాడికి కొద్దిసేపటి ముందే పాకిస్థాన్ కూడా దాడికి సిద్ధమైందని ఆయన తెలిపారు. మే 10వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని కీలకమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరం, ఇతర లక్ష్యాలను తాకినట్లు షరీఫ్ అంగీకరించారు.

## నాలుగేళ్ల కనిష్ఠానికి జీడీపీ వృద్ధి రేటు...
# కానీ చైనాతో పోలిస్తే మెరుగు!!



ఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం కొంత మందగించింది. శుక్రవారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరమైన 2023-24లో నమోదైన 9.2 శాతం వృద్ధితో పోలిస్తే ఇది గణనీయమైన తగ్గుదల అని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉండవచ్చని ఎన్ఎస్ఓ తన రెండో ముందస్తు అంచనాల్లో పేర్కొంది. ప్రస్తుతం విడుదలైన గణాంకాలు ఆ అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. కొవిడ్ మహమ్మారి సంక్షోభం తదనంతరం ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకున్న తర్వాత, వృద్ధి రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఇక, 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి 2025) విషయానికొస్తే, జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదైంది. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నమోదైన 8.4 శాతం వృద్ధితో పోలిస్తే ఇది తక్కువేనని ఎన్ఎస్ఓ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, చైనా ఆర్థిక వ్యవస్థ 2025 మొదటి మూడు నెలల కాలంలో (జనవరి-మార్చి) 5.4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.

# 7 వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం

ఢిల్లీ: ఉద్యోగాల కోత (లేఆఫ్స్) అనే మాట కేవలం ఐటీ, ఇతర కార్పొరేట్ సంస్థలకే పరిమితం కాలేదు. ప్రపంచ శాంతి, మానవతా సేవలకు ప్రతీకగా నిలిచే ఐక్యరాజ్యసమితి (యూఎన్) కూడా ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తున్నట్లు తెలుస్తోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా వేలాది మంది ఉద్యోగులను తొలగించేందుకు యూఎన్ సిద్ధమవుతోందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా, ముఖ్యంగా ఐటీ రంగంలో ఆర్థిక మాంద్యం, ఆదాయం తగ్గడం, కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం వంటి కారణాలతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే తరహా ఆర్థిక సవాళ్లు ఐక్యరాజ్యసమితిని చుట్టుముట్టాయి. యునైటెడ్ నేషన్స్ సెక్రటేరియట్ తమ బడ్జెట్‌లో భారీ కోత విధించుకోవడానికి సిద్ధమైనట్లు సమాచారం. సుమారు 3.7 బిలియన్ డాలర్ల వార్షిక బడ్జెట్‌లో ఏకంగా 20 శాతం తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ బడ్జెట్ కోతలో భాగంగా, దాదాపు 6,900 మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ తొలగింపుల ప్రక్రియను జూన్ 13వ తేదీ నాటికి పూర్తి చేయాలని యూఎన్ భావిస్తున్నట్లు సమాచారం. ఐక్యరాజ్యసమితి ఎదుర్కొంటున్న ఈ ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణంగా అమెరికా నుంచి అందే నిధులలో కోత విధించడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎన్ మొత్తం బడ్జెట్‌లో దాదాపు పావు వంతు నిధులను అమెరికానే సమకూరుస్తుంది. అయితే, గత కొంతకాలంగా అమెరికా నుంచి యూఎన్‌కు అందాల్సిన నిధులలో జాప్యం జరుగుతోందని, కొన్ని సందర్భాల్లో కోతలు కూడా విధిస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా ట్రంప్ హయాంలో అమెరికా విదేశీ సహాయంలో విధించిన కోతలు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నడిచే అనేక మానవతా సంస్థల కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా అమెరికా నుంచి ఐక్యరాజ్యసమితికి దాదాపు 1.5 బిలియన్ డాలర్లు అందాల్సి ఉంది. ఈ చెల్లింపుల విషయంలో నెలకొన్న జాప్యం, అనిశ్చితి యూఎన్ ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చింది. ఐక్యరాజ్యసమితి కంట్రోలర్ చంద్రమౌళి రామనాథన్, అమెరికా చెల్లింపుల వైఫల్యాల గురించి నేరుగా ప్రస్తావించనప్పటికీ, ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. 21వ శతాబ్దంలో ప్రజలకు మెరుగైన భవిష్యత్తును అందించడానికి ఐక్యరాజ్యసమితికి అన్ని దేశాల నుంచి నిరంతర సహకారం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ఆయన వ్యాఖ్యలు పరోక్షంగా నిధుల కొరత వల్ల యూఎన్ కార్యకలాపాలకు ఎదురవుతున్న ఆటంకాలను సూచిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

# క్షణాల్లో శిథిలాల దిబ్బగా మారిన గ్రామం

స్విట్జర్లాండ్: స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో ఘోరమైన మంచు పతనం జరిగింది. బిర్చ్ గ్లేసియర్ కుప్పకూలిన కారణంగా బ్లాటెన్ అనే సుందరమైన ఆల్పైన్ గ్రామం 90 శాతం వరకు మంచు, మట్టి, రాళ్లతో కూరుకుపోయింది. ఈ నెల 28న జరిగిన ఈ విపత్తుకు ముందు 19వ తేదీన భూగర్భ శాస్త్రవేత్తల హెచ్చరికలతో గ్రామంలోని 300 మంది నివాసితులు, పశువులను ఖాళీ చేయించారు. దీంతో ప్రాణనష్టాన్ని భారీగా నివారించగలిగారు. కానీ, 64 ఏళ్ల వృద్ధుడు కొండచరియల కింద చిక్కుకుని గల్లంతయ్యాడు. రక్షణ బృందాలు డ్రోన్లు, జాగిలాలతో గాలింపు కొనసాగుతోంది. అయితే, శిథిలాల అస్థిరత కారణంగా గాలింపు చర్యలను తాత్కాలికంగా నిలిపివేశారు.

క్షణాల్లో శిథిలాల దిబ్బగా మారిన గ్రామం

కేవలం 40 సెకన్ల వ్యవధిలోనే హిమానీనదం కూలిపోవడంతో ఒకప్పటి అందమైన గ్రామం శిథిలాల దిబ్బగా మారిందని అధికారులు తెలిపారు. వాలైస్ ప్రాంతంలోని లాట్‌షెంటల్ లోయలో ఉన్న బ్లాటెన్ దాదాపు పూర్తిగా బురదలో కూరుకుపోయింది. లోంజా నదికి అడ్డుకట్ట పడటంతో ఏర్పడిన కృత్రిమ సరస్సు వల్ల దిగువ ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉండటంతో సమీపంలోని వైలర్, కిప్పెల్ మునిసిపాలిటీలలోని భవనాలను కూడా ముందుజాగ్రత్తగా ఖాళీ చేయించారు. కొత్తగా ఏర్పడిన సరస్సు నుంచి పెద్ద మొత్తంలో నీరు బయటకు వస్తే చుట్టుపక్కల భూభాగం కోతకు గురయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. వాతావరణ మార్పులే ఈ విపత్తుకు ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆల్ప్స్ ప్రాంతంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు గ్లేసియర్ల కరుగుదలకు దారితీస్తున్నాయి. ఇది పర్మాఫ్రాస్ట్ కరుగుదలతో పాటు, పర్వతాల శిలల అస్థిరతను పెంచుతోంది. బ్లాటెన్ గ్రామం మునుపటి అందాన్ని కోల్పోయినప్పటికీ, గ్రామస్థులు తమ మనోబలాన్ని కోల్పోలేదు. గ్రామాధిపతి మాథియాస్ బెల్వాల్డ్ మాట్లాడుతూ "మేము మా గ్రామాన్ని కోల్పోయాం, కానీ మనసును కాదు. మేము ఒకరినొకరం ఆదుకుంటూ తిరిగి నిర్మించుకుంటాం" అన్నారు. ఈ విపత్తు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్వత ప్రాంతాల్లో వాతావరణ మార్పుల ప్రభావాన్ని గుర్తు చేస్తోంది. ఇది భవిష్యత్తులో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

# బీఎస్ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!

ఢిల్లీ: పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాల పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. "ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. త్వరలో ప్యాకేజీ.. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగులు పనితీరులో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని, పాలనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సూర్యాపేటలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధిక మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు చేస్తోందని, చివరి గింజ వరకూ కొంటామని రైతులకు భరోసా ఇచ్చారు. రేషన్లో బియ్యంతో పాటు నిత్యావసరాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను డెన్మార్క్ అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో ప్రారంభిస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే ఉదయ సముద్రం పనులను ఆపేసిందని ఆరోపించారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే కూలిపోయిందని, ఈ ఏడాది కాళేశ్వరం నీళ్లు అవసరం లేకుండానే ఎక్కువ వరి పండిందని పేర్కొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని, ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఉమ్మడి జిల్లాకు కృష్ణా, గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తామని, లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణలో 20 లక్షల ఎకరాలు ఆయిల్ పాం సాగుకు అనుకూలంగా ఉందని, అందుకు తగ్గట్టుగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని తుమ్మల వివరించారు.

## మోదీపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు...
# తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. పాకిస్థాన్‌తో యుద్ధ విరమణ, రఫేల్ యుద్ధ విమానాల అంశాలపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను తెలంగాణ బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైఖరిని తప్పుబడుతూ తీవ్రంగా స్పందించారు. నిన్న జరిగిన 'జైహింద్ సభ'లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ, పాకిస్థాన్‌తో యుద్ధ విరమణ విషయంలో ప్రధాని మోదీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. "దేశ ప్రజలు, వీర జవాన్లు పాకిస్థాన్‌ను అంతం చేయాలన్న పట్టుదలతో ఉండగా, వారి ఆవేశంపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది" అని ఆయన అన్నారు. అంతేకాకుండా, "140 కోట్ల మంది భారతీయుల ఆత్మగౌరవాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోదీ తాకట్టు పెట్టారు" అని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తీవ్రంగా స్పందించింది. "విమానం అంటే దిల్‌సుఖ్‌నగర్ రోడ్ పక్కన దొరికే బొమ్మ అనుకునే సీఎం రవ్వంత రెడ్డి గారు, మీరు రఫేల్ గురించి మాట్లాడితే ఒకటో తరగతి పిల్లవాడు కూడా నవ్వుతాడు" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. కిషన్ రెడ్డి కూడా రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి ఆ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి వరకు మన సైన్యాన్ని నిత్యం కించపరుస్తూనే ఉన్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేయడం ఇదే మొదటిసారి కాదని, గతంలో సర్జికల్ స్ట్రైక్స్‌ను కూడా ప్రశ్నించారని కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. "కాంగ్రెస్ పార్టీకి మన శత్రువుల భాష మాట్లాడటం పరిపాటే" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# రష్యా, చైనా, భారత్ కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైంది

ఢిల్లీ: రిక్ (రష్యా, ఇండియా, చైనా) ఫార్మాట్‌ను పునరుద్ధరించడానికి తాము ఆసక్తిగా ఉన్నామని రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ పేర్కొన్నారు. ఉరల్ పర్వతాలలోని పెర్మ్ నగరంలో భద్రత, సహకారానికి సంబంధించి ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సామాజిక, రాజకీయ సమావేశంలో లావ్రోవ్ మాట్లాడారు. ఈసందర్భంగా మూడు దేశాల గురించి ఆయన ప్రస్తావించారు. 'రష్యా, ఇండియా, చైనా అనే రిక్ ఫార్మాట్‌ను చాలా ఏళ్ల క్రితం రష్యా మాజీ ప్రధాని యెవ్‌గెని ప్రైమకోవ్ చొరవతో ముందుకుతీసుకెళ్లారు. దీంతో ఈ దేశాల మధ్య ఇప్పటివరకు 20కి పైగా సమావేశాలు జరిగాయి. విదేశాంగ విధానాలకు సంబంధించే కాకుండా మూడు దేశాల ఆర్థిక, వాణిజ్యసంస్థల అధిపతులతో కూడా ఈ చర్చలు జరిగాయి. ఉద్రిక్తత పరిస్థితులు పరిష్కరించుకునే దిశగా భారత్, చైనాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఈక్రమంలోనే రిక్ పునరుద్ధరణకు సమయం ఆసన్నమైందని నాకు అనిపిస్తోంది' అని లావ్రోవ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన నాటోపై పలు ఆరోపణలు చేశారు. చైనా కు వ్యతిరేకంగా భారత్ ను మార్చేందుకు నాటో ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. ఇది ఇరుదేశాల మధ్య రెచ్చగొట్టే ధోరణిగా పరిగణించవచ్చన్నారు. గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సుల్లో భారత ప్రధాని మోదీ , చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేకంగా సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా తూర్పు లద్ధాఖ్‌లో ఉద్రిక్తతలు చల్లార్చుకొని తమ బలగాలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. ఈ భేటీ తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు కొంత మెరుగయ్యాయి.

# సీఏ కావాలనుకుని మంత్రి అయ్యాను: నాదెండ్ల మనోహర్

అమరావతి: తాను కూడా చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) కావాలని ఆశించి, ఆర్టికల్స్ కూడా పూర్తి చేశానని, కానీ చివరికి రాజకీయ నాయకుడినయ్యానని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడలో జరిగిన ఐసీఏఐ జాతీయ విద్యార్థుల సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొన్ని లెక్కలకు సంబంధించి ఆరేళ్ల తర్వాత ఆడిటింగ్ నిర్వహించడం ఆశ్చర్యం కలిగిస్తోందని, ప్రభుత్వ లెక్కల విషయంలో ఇంత జాప్యం మంచిది కాదని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడికైనా చార్టర్డ్ అకౌంటెంట్ లేదా న్యాయవాది సహాయం కచ్చితంగా అవసరమని ఆయన పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ఆధారితం నుంచి సాంకేతికత ఆధారితంగా రూపాంతరం చెందుతోందని మంత్రి తెలిపారు. కొనుగోలు శక్తిలో మన దేశం జపాన్‌ను అధిగమించిందని చెప్పారు. రాష్ట్రానికి త్వరలో అనేక అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ చైన్లు రానున్నాయని, వాటికి సీఏల సేవలు ఎంతగానో అవసరమని అన్నారు. "ఈ ఏడాది చివరి నాటికి భారతదేశం నాలుగు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది" అని ఆయన అంచనా వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మనోహర్ వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడిస్తున్నామని, వాట్సాప్ ద్వారా పంట కొనుగోళ్లకు అవకాశం కల్పిస్తే 74 వేల మంది రైతులు నమోదు చేసుకోగా, 18 వేల మంది తమ పంటను విజయవంతంగా అమ్ముకున్నారని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు అందుబాటులోకి తెస్తామని, రైతులు విక్రయించిన ధాన్యం బస్తాలకు క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రజలను కూడా పీ4 (ప్రజా భాగస్వామ్యం)లో భాగస్వాములను చేయడానికి కారణం, వారు కూడా దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని చెప్పడానికేనని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. "లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం"అని మంత్రి తెలిపారు

## భాజపాలో భారాస విలీనం వద్దనే
# గళం వినిపించాల్సి వస్తోంది



మొదటి పేజి తరువాయి

పార్టీ తనను బహిష్కరిస్తుందని తాను అనుకోవడం లేదని కూడా ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కవిత వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా బీసీల సమస్యలు, వారి అభ్యున్నతికి సంబంధించిన అంశాలపై చర్చిస్తామని ఆమె తెలిపారు.

# డ్రగ్స్‌ను దూరం పెట్టినట్లే వాటినీ దూరం పెట్టండి

మొదటి పేజి తరువాయి



తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ సినీ నటుడు విజయ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో పదో తరగతి, పన్నెండో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, "ఈ ప్రకృతికి కులం, మతం ఉన్నాయా?" అని విద్యార్థులను ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం అందరికీ సమాన అవకాశాలు కల్పించిందని, ప్రజాస్వామిక విలువలను పాటించాలని మీ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని ఆయన కోరారు. అవినీతి కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, విశ్వసనీయత కలిగిన వ్యక్తులకే ఓటు వేయాలని సూచించారు. "కుల, మతాల ఆధారంగా జరిగే విభజనను తోసిపుచ్చండి. అలాంటి వాటితో మీ మనసు పాడుచేసుకోకండి. సూర్యుడు, వర్షం వంటి ప్రకృతి శక్తులకు ఈ భేదాలున్నాయా? డ్రగ్స్‌ను ఎలాగైతే దూరం పెడతారో, అలాగే కులం, మతం వంటి వాటిని కూడా దరిచేరనీయకండి. ప్రజాస్వామ్యం ఉన్నప్పుడే ఈ ప్రపంచంలో స్వేచ్ఛ ఉంటుంది" అని విజయ్ అన్నారు. ఇదిలా ఉండగా, తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీవీకేతో పాటు ఇతర ప్రధాన రాజకీయ పార్టీలు కూడా ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహరచనలో నిమగ్నమయ్యాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వాన్ని విజయ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అదే సమయంలో బీజేపీ పైనా ఆయన విమర్శలు చేస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు..

మొదటి పేజి తరువాయి




ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ, "శక్తిమంతమైన దాడులతో భారత్ దూసుకురావడంతో, సైనిక చర్యలను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచ దేశాలను అభ్యర్థించింది. మనం మన నిబంధనలకు అనుగుణంగానే ఆపరేషన్‌ను నిలిపివేశాం. ఆ సమయంలో నౌకాదళం పాత్ర ప్రశంసనీయం. పాకిస్థాన్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను మన వాయుసేన ధ్వంసం చేయగా, అదే సమయంలో సముద్రంలో మన నౌకాదళం చూపిన సంసిద్ధత పాకిస్థాన్ నౌకాదళాన్ని కనీసం ఒక్క అడుగు కూడా కదలనివ్వకుండా చేసింది" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "మీరు (నౌకాదళం) ముందుగానే మోహరించడంతో పాకిస్థాన్ ధైర్యం దెబ్బతింది. మీరు పాక్‌పై ప్రత్యక్షంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా రాలేదు. మీ సన్నద్ధతే ఆ దేశానికి బలమైన సందేశాన్ని పంపింది. భారత నౌకాదళ శక్తిని, సైనిక సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయంతో వణికిపోయింది" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కేవలం విరామం మాత్రమే ఇచ్చామని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "పాకిస్థాన్ మరోసారి తప్పు చేస్తే, ఈసారి కోలుకునే అవకాశం కూడా ఇవ్వకుండా అత్యంత తీవ్రంగా ప్రతిస్పందిస్తాం" అని ఆయన హెచ్చరించారు.

## యార్లగడ్డ ఆదేశాల మేరకు డ్రైన్లపూడిక తీత పనులు ప్రారంభం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరంలో డ్రైనేజీల పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. వర్షాకాలం ప్రారంభం కావటంతో గ్రామాల్లోని డ్రైనేజీల పూడిక తీసి శుభ్రం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ నిధులతో గన్నవరంలో డ్రైనేజీ పనులను ఈ నెల రెండో వారంలో పాటి దిబ్బల వద్ద ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు. వివిధ కారణలతో ఈ పనుల్లో జాప్యం జరుగ్గా ఈ సమస్య ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళింది. వెంటనే స్పందించిన యార్లగడ్డ డ్రైనేజీ పనుల్లో జాప్యం జరగటంపై సంబంధిత అధికారులను ప్రశ్నించిన ఆయన తక్షణమే పనులు చేపట్టాలని పంచాయతీ ఈఓ ని ఆదేశించారు. దీంతో శుక్రవారం ఉదయం నుంచి జాతీయ రహదారి పై డ్రైనేజీల్లో సిల్టు తీసి శుభ్రం చేసే పనిని గ్రామపంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికను చేపట్టారు. గన్నవరంలోని ప్రధాన డ్రైన్ లతోపాటు అంతర్గత రహదారుల్లోని డ్రైనేజీలలో పూడిక తీసి మురుగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు తెలిపారు.



## రాగులుపాడు కాలువకు
## రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాం
### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవర గుడి జగదీష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు మే 31 (శుభోదయం న్యూస్): రాగులపాడు కాలువ నిర్మాణానికి 215 ఎకరాల భూమి అవసరం అవుతుందని రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వాలని రైతులను ప్రార్థిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవర గుడిజగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాగులుపాడు కాలువ నిర్మాణానికి 215 ఎకరాల భూమి అవసరం అవుతున్న నేపథ్యంలో రైతులు భూములను ఇస్తే పంట కాలువ ద్వారా ఉరవకొండ మండలము గుంతకల్ మండలము వజ్రకరూరు మండలాల రైతుల పొలాలకు నీరు అంది కరువును జయించవచ్చని ఆయన వెల్లడించారు ఈ మేరకు ఆర్థిక మంత్రి పదవి కూడా తమ చర్చించామన్నారు రైతులు స్వచ్ఛందంగా భూములను ఇస్తే కాలు నిర్మాణానికి తాము కృషి చేస్తామని ఆయన చెప్పినట్లు జగదీష్ చెప్పారు రైతులకు మార్కెట్ ధరకే భూముల విలువను ప్రభుత్వం ద్వారా కట్టించేందుకు తాము కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ లకు చెందిన రైతు సంఘం నాయకులు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై అలుపు లేని పోరాటం సిఐటియు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు మే 31 (శుభోదయం న్యూస్): సిఐటియు 55 వ సంవత్సరం నుంచి కార్మిక సమస్యలపై అలుపు లేని పోరాటం చేసి ఎంతోమంది కార్మికులకు చేకూర్చిందని సిఐటియు నాయకులు ఎస్కెయం భాష అన్నారు సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవం గుంతకల్ పట్టణంలో విద్యుత్ కార్యాలయం వద్ద సిఐటియు సీనియర్ నాయకులు. భాష సిఐటియు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ.. 1970 సిఐటియు సంఘం ఏర్పడిందఇప్పుడు 55వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది అన్నారు అపుడు నుంచి ఇప్పటిదాకా కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం సిఐటియు 1975లో వచ్చిన కార్మిక వ్యతిరేక ఎమర్జెన్సీని సిఐటియు వ్యతిరేకించిందని తెలిపారు 1978 లో జనత ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక సంబంధాల బిల్లు సమ్మెలను అనేక రంగాల్లో నిషేధించిందని కార్మికుల హక్కుల కు అడ్డుకట్టు వేసింది ఈ బిల్లుకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలన్నీ కూడగట్టి బిల్లును చెత్తబుట్టిలో వేయించింది అలాంటి నిరంతర పోరాటాలతో కార్మికుల తో ఐక్యమై నిరంతరం పోరాటం చేస్తున్న దేశంలో ఏదైనా కార్మిక సంఘం ఉందంటే అది ఒక సీఐటీయూనని తెలిపారు. కార్మికుల ఐక్యం చేయడంలో సిఐటియు పాత్ర ఎంతో కృషి ఉందని, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు సిఐటి కార్మిక సంఘం పోరాడుతుందని. జూలై 9వ తారీకు జరగబోయే దేశవ్యాప్త సమ్మెను కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యుత్ కార్మికుల సంఘం కార్యదర్శి తేజ్,సూరి,ఉసేన్ పీర,పీరా,లావణ్య,ఆటో యూనియన్ నాయకులు మోహన్ కుమార్,వనూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమస్యలు తెలుసుకున్న...
### జిల్లా కలెక్టర్కు ధన్యవాదములు : సిపిఐ నాయకులు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు మే 31 (శుభోదయం న్యూస్): గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిని రాత్రి సమయంలో మారువేషంలో వచ్చి ఆసుపత్రి లో తిరిగి అంబులెన్స్ డ్రైవర్స్ ని 'నర్సులను వైద్యుల ను పేషెంట్లు దగ్గర సమాచారం తెలుసుకుని అధికారికంగా తగు నిర్ణయాలను తీసుకోవాలని డి సి ఎం ఓ ఉత్తర్వులు పంపించడం జరిగింది. పట్ల సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో హాస్పిటల్ పరిశీలన నిర్వహించడం జరిగింది . అందులో లోపాలను కూడా సూపర్డెంట్ వివరించడం జరిగింది. అనంతరం శుక్రవారం సిపిఐ నాయకులు ప్రసాద్ ,గోల్డ్ నూర్ బాషా మాటలాడుతూ ఆస్పత్రిలోకలెక్టర్ సిపిఐ పార్టీ నాయకులు పరిశీలన చేసిన అనంతరం మార్పు జరిగిందని సూపర్నెంట్ అజేంద్రరావు అడగగా ప్రైవేట్ అంబులెన్స్ ని హాస్పిటల్లోనికి రానివ్వట్లేదని సెక్యూరిటీ గార్డ్ ఎక్కడ నియమించారో అక్కడే వాళ్ళ డ్యూటీని నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తనిఖీకి వచ్చినప్పుడు రామ్ చంద్ర అనే సెక్యూరిటీ గార్డ్ అక్కడ లేనందువలన అతనికి మేమో ఇవ్వాలనిఅంబులెన్స్ ని మరమ్మతులు చేసి వాడకంలోకి తీసుకురావాలని ఆదేశించారని వివరించడం జరిగిందిబెడ్లపైన దుప్పట్లు గురించి అడగగాకొన్ని దుప్పట్లు పేషెంట్లు దొంగిలించారని మిగతా వాటిని ధోబి సెంటర్లో ఉతకడానికి తీసుకెళ్లారని మరికొన్ని కొరత ఉండడం వలన జిల్లా హెడ్ క్వార్టర్ కి సమాచారం ఇచ్చి మరి కొన్ని తెప్పించుకుంటామని వివరించారు చూడడానికి పోతే బెడ్లపైన దుప్పట్లు లేవు, అదే విధంగా రుమాలు నీటిగా లేవు గతంలో ఏ విధంగా ఉన్నాయో అదే విధంగా ఉన్నాయి గాని మార్పు ఏమి జరగలే దు. కలెక్టర్ మరి ఒక్కసారి. చొరవ తీసుకొని సంబంధించిన హాస్పిటల్ అధికారులపై ఒత్తిడి పెంచే విధంగా చూడాలని సిపిఐ నాయకులు కోరడం జరిగింది.

## ధర్మవరం బీజేపీ ఆధ్వర్యంలో
## ఘనంగా అహల్యాబాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి







ఉమ్మడి అనంతపురం జిల్లా న్యూస్ బ్యూరో" నరేంద్ర "(శుభోదయం న్యూస్): ధర్మవరం బిజెపి ఆధ్వర్యంలో పుణ్య శ్లోక అహల్య బాయ్ హెూల్గర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తోలుత పట్టణంలోని గాంధీనగర్ చౌడమ్మ దేవాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్, కళా జ్యోతి సర్కిల్, గర్ల్స్ హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ, పుణ్య శ్లోక అహల్య బాయ్ హెూల్గర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పట్టణాలతో పాటు ముఖ్యంగా దేవాలయాల్లో ఆవిడకు ఇవాళ అర్పించే కార్యక్రమంతో పాటు అహల్య బాయ్ నిర్మించిన శ్రీశైలం పుణ్యక్షేత్రంలో కూడా కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి మంత్రి సత్య కుమార్ కూడా పాల్గొంటారని తెలిపారు.అలాగే చతిస్గడ్ ముఖ్యమంత్రి రాజమండ్రిలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నామని అదేవిధంగా అహల్య బాయ్ హెూల్గర్ అంటే ఒక సుపరిపాలనే కాదు ఈ దేశంలో ఆధ్యాత్మిక వైభవాన్ని భారతదేశ ఆత్మని పున ప్రతిష్ట చేసిన దిశాలి అని ఆవిడ ఒక మాతృమూర్తి ఆవిడ ఒక పవిత్రమైన జీవితం ప్రజల్లోకి తీసుకెళ్లి గొప్ప పని స్వయంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకెళు న్నారని తెలిపారు. అనంతరం మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ %- %అహల్యాబాయ్ హెూల్కర్ భారత దేశపు గొప్ప మహిళా పాలకులలో ఒకరు. ఆమె పరిపాలన సమర్థత, ధర్మపరమైన దృక్పథం, ప్రజా సేవ పట్ల ఉన్న నిబద్ధత భవిష్యత్ తరాలకు ఆదర్శం. మహిళా సాధికారతకు ఆమె ప్రవేశపెట్టిన మార్గం, నేటికీ సమకాలీన ప్రపంచానికి పాఠం చెబుతోంది. బీజేపీ పార్టీ చరిత్రను, సంస్కృతిని, ధర్మాన్ని గౌరవించే సంస్థగా నిలుస్తూ, ఇలాంటి మహనీయుల జయంతులను పురస్కరించుకుని యువతకు స్ఫూర్తి నింపే కార్యక్రమాలను నిర్వహిస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉత్తమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షులు రాము, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, మహిళా మోర్చా నాయకులు, యువమోర్చా సభ్యులు, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రజల పక్షాన నిలిచిన మంత్రి సత్యకుమార్ యాదవ్








ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర"( శుభోదయం న్యూస్) : ధర్మవరం పట్టణంలోని 38వ వార్డు, 39వ వార్డు మరియు తారకరామపురం ప్రాంతాల్లో తలెత్తుతున్న ప్రజా సమస్యలపై మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు చొరవగా స్పందించారు. గురువారం ఉదయం, ఈ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎన్డీయే కార్యాలయాన్ని సందర్శించి తమ భౌతిక సమస్యలను ఆరోగ్యశాఖ మంత్రి నాయకత్వానికి తెలియజేశారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న లోపాలు, పాడైన రహదారులు, నిరంతర విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను వారు ప్రస్తావించారు. ప్రజల వినతులను స్వీకరించిన హరీష్ బాబు , శుక్రవారం ఉదయం స్వయంగా 38వ వార్డు, 39వ వార్డు మరియు తారకరామపురం ప్రాంతాలకు వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం హరీష్ బాబు సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ వంటి అంశాల్లో త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకునేలా చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుంటామని, ధర్మవరం పట్టణాభివృద్ధిలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఇలాంటి సమస్యలపై ప్రజలు భయపడకుండా ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. ప్రజల అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలే మంత్రి సత్య కుమార్ యాదవ్ మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, జూటూరు వెంకటేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా
## అడ్మిషన్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వెంటనే
## తొలగించాలనీ అసిస్టెంట్ "ఏడి"కి వినతి...



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా ( పి,ఎస్,ఫ్) జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి, "ఏఐఎస్ఫ్ "రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ, "ఏఐఎస్ఓ "రాష్ట్ర కన్వీనర్ నిరంజన్, మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా నందు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ ఫ్లెక్సీలు,పాంప్లెట్ తో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి, విద్యార్థులను పాఠశాలలో చేరేలా ప్రలోభ పెడుతున్నారు.అంతేకాకుండా ( జీవో నో )1 సెక్షన్ 8 ప్రకారం ఏ ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లోనూ విద్యార్థికి సంబంధించి విద్యాసామగ్రి అమ్మకాలు చేయకూడదని ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయినా ప్రభుత్వ నిబంధనను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యం వారు తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రులతో మా యొక్క పాఠశాలలోనే బుక్స్ గాని షూస్ గాని టైస్ గాని యూనిఫామ్స్ గాని బ్యాగ్స్ గాని మా దగ్గరే కొనాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ యొక్క విద్యాసామాగ్రి ధరలు ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువగా వేసి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రక్తం పిలుస్తున్నారు. అలాగే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు సరైన మౌలిక సదుపాయాలు ఉంటాయని ఆలోచించి పిల్లలను ప్రైవేటు పాఠశాల చేర్చితే అక్కడ కనీసం మాలిక వసతులు తరగతి గదులు ఉండవు,బాత్రూం ఉండవు,పిల్లలకు క్రీడామైదానం ఉండదు,సరైన విద్యా అర్హత లేని ఉపాధ్యాయులు, వంటి సమస్యలతో కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో పరిస్థితి.శ్రీ సత్య సాయి జిల్లాలో కొన్ని ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలు పెద్దపెద్ద ఫ్లెక్సీ హెూటింగులతో అడ్మిషన్లు ప్రారంభమైనవి అని వేసినారు.దీనిపట్ల స్థానికంగా ఉన్న విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు.వారు స్పందించకపోవడంతో ముడుపులు ఏమైనా అందినాయ అని మాకు అనుమంగా ఉంది.కావున జిల్లా విద్యాశాఖ అధికారిగా మీరైనా స్పందించి ఏదైతే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ అడ్మిషన్లు పాల్పడుతున్న మరియుపుస్తకాలు అమ్ముతున్న,బ్యానర్లు వేసిన పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకొని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము.అదేవిధంగా జిల్లాలో కొంత మంది ( ఎంఈఓ)లు దాదాపు 10 సంవత్సరాలుగా ఒకే చోట పతకుపోయారు.కావున వారిని వేరొక మండలాలకు బదిలీ చెయ్యాలి అని డిమాండ్ చేస్తున్నాము.లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమలు చేస్తామని తెలియజేస్తున్నాము.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే నునసారాళ్ళ గ్రామానికి చెందిన సాగునీటి సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, జయసుధ దంపతుల కుమార్తె ఊర్మిళ తో పత్తికొండ పట్టణం బోయ పకీరప్ప ,వరలక్ష్మి దంపతుల కుమారుడు లోకేష్ కు శుక్రవారం పత్తికొండ పట్టణంలోనే కే జి న్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల కు చెందిన నాయకులతో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు కూడా వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన వారికి సాగునీటి సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, జొన్నగిరి సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ లు స్వాగతం పలికి వివాహ వేడుకలకు ఆహ్వానించారు.

## ఒకరోజు ముందుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్): 31.05.2025 ఉదయము నుండి సాయంత్రం వరకు లింగసముద్రం మండలంలోని అన్ని గ్రామాల యందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉన్నది 5198 మంది %=ూ% 22459500.00 అందువలన వృద్ధాప్యపింఛన్ల దారులు .వితంతు పింఛన్దారులు. వికలాంగులు మరియు ఇతర పింఛన్లు తీసుకునే అందరూ మీ ఇళ్ల దగ్గరే ఉండి పింఛన్లు తీసుకోవాల్సిందిగా కోరడమైనది పింఛను పంపిణీ చేసే సిబ్బంది మీ ఇళ్లకు వచ్చి పంపిణీ చేస్తారు కావున అందరూ రేపు అందుబాటులో ఉండవలసిందిగా లింగసముద్రం మండలం ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు కోరడమైనది.

# పీడిత ప్రజల మహాశక్తి ఓంకార్




రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ఓంకార్ ఓ వ్యక్తి కాదని పీడిత ప్రజల మహాశక్తి అని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)(ఎంసీపీఐ (యు))రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూమాటి శివయ్య అన్నారు. ఎంసీపీఐ వ్యవస్థాపకుడు, శుక్రవారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు యోధుడు ఎం ఓంకార్ శత జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కమ్యూనిస్టు యోధుడు ఓంకార్ సేవలను స్మరిస్తూ మాట్లాడారు. అసెంబ్లీ టైగర్ గా వ్యవహరించబడే ఓంకార్ సామాజిక ఉద్యమ నేతగా రాణించారన్నారు. ఓంకార్ తన జీవిత కాలమంతా బడుగు, బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కోసం నిత్య పోరాటాలను కొనసాగించారని తెలిపారు. నైజం రజాకారు, భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమ తిప్పని పోరాటం కొనసాగించి తద్వారా భూస్వాముల భూములను పేదలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. 1964 లో మార్క్సిస్ట్ పార్టీ నిర్మాణంలో, 1984 నుంచి పార్టీ వ్యవస్థాపక నేతగా అమరత్వం పొందే వరకు ఎంసీపీఐ (యూ) పార్టీ నిర్మాణంలో ఓంకార్ ప్రధాన భూమిక పోషించారన్నారు. 1972 నుంచి 1994 వరకు వరుసగా ఐదుసార్లు నర్సంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన ఘనచరిత్రతో ఓంకార్ బడుగు, బలహీన, పీడిత ప్రజల గొంతుకై ప్రజలచే అసెంబ్లీ టైగర్ గా గౌరవించబడ్డారన్నారు. 16 ఏళ్ళ వయసులోనే నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఓంకార్ ప్రజా ఉద్యమాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. కార్యక్రమంలో మాచర్ల, గురజాల డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు, మహిళా నాయకులు చంద్రకళ, అంజమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి తూమాటి మణికంఠేశ్వరరావు, స్థానిక మండల నాయకులు సుందర్ రావు, మాచర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సమస్యల తిష్ట పడకేసిన పారిశుధ్యం
## పత్తాలేని ప్రత్యేకాధికారులు గ్రామీణ ప్రజలకు నిత్యం అవస్థలు



బల్లికురవ, శుభోదయం న్యూస్ : మండల పరిధిలోని పారిశుద్ధ్యం లోపించి పల్లెలు అస్తవ్యస్తంగా మారాయి. గ్రామాలలోని ప్రధాన విధులలో మురుగు నీరు నిలిచి ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వర్షాకాలం రాకముందే పరిస్థితి అధ్వానంగా మారడంతో ఈగలు, దోమల బెడద పెరిగి వ్యాధులు





విజృంభించడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందిగా గురవుతున్నారు. ప్రధానంగా గ్రామాల్లో విద్యుత్ దీపాలు, తాగునీటి సమస్యలు, పారిశుధ్య పనులు పట్టించుకునే నాధుడే లేడు గ్రామాల్లో ఎక్కడికక్కడ చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. గ్రామాలలో సరైన డంపింగ్ సదుపాయాలు లేకపోవడంతో చెత్తను సైడ్ కాలువల్లో పడేస్తున్నారు చెత్త నిర్వహణ, సేకరణ సరిగ్గా జరగడం లేదని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా మండలంలోని బల్లికురవ అంబడిపూడి వల్లాపల్లి ఎస్టీ కాలనీలలో సైడ్ కాలువల లొ మురుగు చెత్త నిండడంతో నీటిపారుదల లేక దుర్వాసన చెందుతున్నాయి. కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పట్టించుకునే అధికారులే లేరని నిరాశ చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పల్లెల సమస్యలు గుర్తించి వెంటనే పారిశుద్ధ్య పనులు చేయాలని పల్లెల ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ పోలేరమ్మ తల్లి
## విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



పామూరు (చంద్రశేఖరపురం) మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సీయస్ పురం మండలం గుంతచేన్నంపల్లె గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా అమ్మవారి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్..శ్రీ పోలేరమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు..ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వెంకటయ్య,మితికాల గురవయ్య,మన్నేపల్లి పెద్దన్న,ఎం. వెంకటేశ్వర్లు, గిద్దామాలకొండయ్య,గ్రామ సర్పంచ్ భాను తేజ,తిరుమలయ్య,కొత్త శ్రీనివాసులు,కొత్త నాగేశ్వరావు,కొత్త తిరుమలయ్య, కలిగిరి శ్రీరాములు,బండి పద్మనాభం,బుర్రాల పార్ధసారధి,కొత్త వాసు, కొత్త వీరయ్య,గోబ్బిళ్ల శ్రీనివాసులు, తమ్మినేని శివరామిరెడ్డి,ప్రభాకర్, ఈర్ల శ్రీను, మోటు తదితరులు పాల్గొన్నారు..

## మహానాడు విజయవంతం చేసిన కనిగిరి నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని కడప లో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు వైకాపాకు రాయలసీమలో ఏడు సీట్లు వస్తే కడప జిల్లాలోని కూటమికి ఏడు స్థానాలు గెలిచిందని 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పది కి పది స్థానాలు గెలవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుయారవ శ్రీనివాసులు, పిడుగు శ్రీనివాసులు





పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కడపలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడుకు నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వెళ్లిన కనీ విని ఎరిగిన రీతిలో విజయవంతం చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై నమ్మకం భవిష్యత్తు యువ నాయకులు ఉన్న విశ్వాసం ప్రతి ఒక్క కార్యకర్త ముఖంలో స్పష్టంగా కనిపించిందని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ నిజమైన బలంగా నిలిచి మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు మహానాడు వంటి మహా సంబరాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా కార్యకర్తలు అసౌకర్యం కలగకుండా నిర్వహించిన మహానాడు కమిటీలకు యంత్రంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కూటమి నేతలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న కొవిలం పాడు గ్రామ సర్పంచ్



చంద్రశేఖరపురం (పామూరు) మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): టి బి ముక్త భారత్ అభియాన్ అవార్డ్. ను ఈరోజు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్న కొవిలం పాడు గ్రామ సర్పంచ్..ఈరోజు ప్రకాశం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం వేర్పాటు చేసిన కార్యక్రమంలో %ఎం% పురం మండలం కోయిలంపాడు గ్రామపంచాయతీని టివి రహిత గ్రామపంచాయతీగా ఎన్నికైనందునా. గతం లో జిల్లా వైద్య అధికారులు జిల్లా లో సర్వే చేపట్టారు చేపట్టిన సర్వేలో కోవిలంపాడు గ్రామపంచాయతీలో ఎటువంటి టివి కేసులు లేనందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ గారి చేతుల మీదుగా అవార్డులను అందుకోవటం జరిగింది గ్రామ సర్పంచ్ బుజ్జి తెలిపారు.

## కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు పాల్గొన్న వివిధ వర్గాల నాయకులు



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలో వెలసినటువంటి శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు జూన్ 5వ తేదీ నుండి 13 వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమాల ఏర్పాట్లు పై కార్య నిర్వహణ అధికారి గిరి రాజు నరసింహ బాబు శుక్రవారం మదన వేణుగోపాలస్వామి దేవస్థానంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలకి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు సత్తిబాబు, టిడిపి నాయకులు బైరెడ్డి



జయరాం రెడ్డి, పిడుగు శ్రీనివాసులు, బండ్ల నారాయణ, వాయినేని రాఘవ, సరాబు చంద్ర, కావిటి సుబ్బయ్య, పేరం రఘునాథరెడ్డి, పందిటి హరీష్, సోమిశెట్టి నారాయణ, తడికమల సుబ్బారావు, పసుపులేటి రఘు, వివిధ వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బైరెడ్డి, బోయిళ్ళ



పామూరు, శుభోదయం న్యూస్: కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో శుక్రవారం సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు పోలు సుధాకర్ రెడ్డి సారధ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో లక్ష్మీ నరసాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మన్నేపల్లి విజయ శేఖర్, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, గవిరెడ్డి రమణారెడ్డి, గవిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఇల్లూరి శ్రీనివాసులు రెడ్డి, బోయిళ్ళ తిరుపతిరెడ్డి, గవిరెడ్డి శ్రీదేవి గ్రామస్తులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.


## మెహర్ కుమార్ మృతి పత్రికా రంగానికి తీరని లోటుకలవగుంట భరత్ రెడ్డి




శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : తొట్టంబేడు వార్త దినపత్రిక విలేకరి చిట్టత్తూరు మెహర్ కుమార్ ఆకస్మిక మరణం పత్రికా రంగానికి తీరనిలోటని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మెహర్ కుమార్ పత్రికా రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. సుమారు మూడు దశాబ్దాల పాటు విలేకరిగా ఆయన సేవలు అందించారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ...ఎన్నో సమస్యలు పరిష్కారానికి మెహర్ కుమార్ కృషి చేశారన్నారు. వార్తలే శ్వాసగా జీవించిన గొప్ప పాత్రికేయుడు మెహర్ కుమార్ అని కలవగుంట భరత్ రెడ్డి కొనియాడారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో మెహర్ కుమార్ తెలియని రాజకీయ నేతలు, అధికారులు లేరన్నారు. రాజకీయ నేతలు, అధికారులతో ఈయన సత్సంబంధాలు కలిగి ఉండేవారన్నారు. నిత్యం నిద్ర లేచినప్పటి నుంచి.. నిద్ర పోయే వరకు వార్తలే ప్రపంచంగా బతికిన గొప్ప పాత్రికేయుడు మెహర్ కుమార్ అని కలవగుంట భరత్ రెడ్డి పేర్కొన్నారు. ఇంత అంకితభావం కలిగిన పాత్రికేయుడు శాశ్వతంగా దూరం కావడం తనకు తీవ్ర ఆవేదన కలిగిస్తోందని ఆయన అన్నారు. మెహర్ కుమార్ లేని లోటును తీర్చడం సాధ్యం కాదని కలవగుంట భరత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మెహర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరుకున్నాడు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు మే 31 (శుభోదయం న్యూస్): జాబ్**



**మేళాకు శేషస్ స్పందన లభించింది పట్టణంలోని శ్రీ సాయి మహిళా డిగ్రీ కళాశాల లో శుక్రవారం ఏ పీ ఎస్ ఎస్ డి సి ఆద్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా నందు ఎస్.బి.ఐ లైఫ్, ఎస్.బి.ఐ క్రెడిట్ కార్డ్స్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మరియు టాటా మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ తో కలిసి 13**




**ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాకు 264 మంది నిరుద్యోగులు హాజరుకాగా అందులో 98 మంది ఉద్యోగాఅర్హత సాధించారు. ఇందులో కొంతమందికి టాటా కంపెనీ వారు వెంటనే నియామకపత్రాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎస్ ఎస్ డి సి జిల్లా అధికారి ప్రతాపరెడ్డితో పాటు వారి సిబ్బంది మహేష్, శ్రావణి,లోకేష్ లు పాల్గొన్నారు. అలాగే వివిధ కంపెనీల హెచ్ ఆర్ లు మరియు కళాశాల కరెస్పాండంట్ ప్రభాకర్ పాలోన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వహణలో ఏ పీ ఎస్ ఎస్ డీ సి వారు చేసిన కృషిని అభినందించారు.**

## మహానాడుకు జయప్రదం చేసిన పామూరు మండల పట్టణ

### తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు...

### మండల అధ్యక్షుడు పువ్వాడి

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ



అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కడపలో మహానాడు ను ప్రతిష్టాత్మకంగా కనీ విని ఎరగని రీతిలో నిర్వహించిన సందర్భంగా పామూరు మండల నుండి హాజరైన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు కష్టస్, యూనిట్ ఇన్చార్జెస్, బూతు కన్వీనర్లు, కో కన్వీనర్ మహిళా నాయకులకు ధన్యవాదాలు తెలియజేసిన తెలుగుదేశం మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మాజీ మోపాడు చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, కంబాలదిన్నె గ్రామ అధ్యక్షులు మన్నం రమణయ్య , గోపాలపురం టిడిపి నాయకులు పాలపర్తి రమణయ్య, పాలపర్తి నరేష్, ఉప్పలపాటి హరిబాబు, నర్సింగ్ సాంబయ్య, మెంటా నరసింహారావు, షేక్ హాజీ గౌస్, పందిటి హరీష్, పాలపర్తి వెంకటేశ్వర్లు, బండ్ల నారాయణ, నాగేంద్ర చారి,

## కాలువలు పరిశుభ్రత



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శీనివాసరావు (శుభోదయం నూస్): యరపతినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్, డీఈ, ఏఈ ఆధ్వర్యంలో ఈరోజు లెలిన్ నగర్ కాలనీలో కాలవల్లో భారీగా పెరిగిన గడ్డి మురికి తీపించటం జరిగినది.

## ప్రకాశం జిల్లాలో కొర్లమడుగు టాప్ బెస్ట్ సర్పంచ్ గా బత్తుల సుబ్బలక్ష్మి



దర్శి మండలం, శుభోదయం న్యూస్: ప్రకాశం జిల్లాలో దర్శి మండలం కొర్లమడుగు గ్రామ పంచాయతీ ఉత్తమ స్థానంలో నిలిచింది. టిబి వ్యాధి నివారణలో ప్రకాశం జిల్లాలోనే కొర్లమడుగు మొదటి స్థానం కైవసం చేసుకుంది. టిబి వ్యాధి నివారణలో కొర్లమడుగు గ్రామపంచాయతీని ఉత్తమ స్థానంలో నిలిపిన గ్రామ సర్పంచ్ బత్తుల సుబ్బలక్ష్మి సుబ్బారెడ్డి ను జిల్లా అధికారులు ప్రశంసించారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదగా కొర్లమడుగు గ్రామ సర్పంచ్ బత్తుల సుబ్బలక్ష్మి సుబ్బారెడ్డి బెస్ట్ సర్పంచ్ గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అధికారులు సర్పంచ్ బత్తుల సుబ్బలక్ష్మి సుబ్బారెడ్డి ను అభినందిస్తున్నారు.

## సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ వారికి కుక్క పిల్లలను అప్పగించిన రైల్వే ఆర్ పి ఎఫ్ పోలీసులు..



ఒంగోలు, శుభోదయం న్యూస్: ఒంగోలు రైల్వే స్టేషన్లో ఆర్పిఎఫ్ సిఐ.. సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ చైర్మన్ తాడిపర్తి దివ్యకు 4 చిన్న కుక్క పిల్లలను పోషణ నిమిత్తం అప్పగించారు .. వివరాలులోకి వెళితే బెంగళూరు నుంచి విజయవాడ వైపు వెళుతున్న రైలులో 30 రోజులు వయసు ఉన్న చిన్న కుక్క పిల్లలు నాలుగింటిని రైల్లో వదిలేశారు రేణిగుంట దగ్గరకు రైలు వచ్చినప్పుడు రైలు గార్డు గమనించి కుక్క పిల్లలు ఎవరివి అని విచారించడం జరిగింది. ఎవరు సరైన సమాధానం చెప్పకపోవడం వల్ల ఒంగోలు రైల్వే స్టేషన్ లో నాలుగు కుక్కపిల్లలను రైల్వే ఆర్పిఎఫ్ పోలీసులకు అప్పగించారు. వారు గతంలో సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ వారు ఒంగోలు రైల్వే స్టేషన్ లో కుక్క పిల్లకు ప్రమాదం జరిగినప్పుడు వారు ఈ ఫౌండేషన్కు అప్పగించారు దానిని దృష్టిలో పెట్టుకొని ఫౌండేషన్ వారికి ఫోన్ చేసిఈ నాలుగు కుక్క పిల్లలను (పప్పీస్) వారికి అందించి వాటి ఆలనా పాలన చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ తాటిపర్తి దివ్య మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సెల్ నెంబర్7075799899

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మరియు ఎంపీపీ గంగసాని లక్ష్మీ లను...

### సన్మానించిన లక్ష్మీ నరసాపురం గ్రామ నాయకులు



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం ఎంపీపీ గంగసాని లక్ష్మీ మరియు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించిన లక్ష్మీ నరస పురం పంచాయతీ వైసీపీ నాయకులు కాటంరెడ్డి గురు భాస్కర్,పాలకొల్లు హరికృష్ణ రెడ్డి,జక్కు రామకృష్ణారెడ్డి,జక్కు కృష్ణారెడ్డి,జక్కు శ్రీనివాసులు రెడ్డి,మూల సుబ్బారెడ్డి,పోలు మోహన్ రెడ్డి,నాగూరు మాలకొండ రెడ్డి,జక్కు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

### గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని శ్రామికుడు నిత్య ప్రజా సేవకుడు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మ దినోత్సవం ని పురస్కరించుకొని స్థానిక ప్రధాన చౌరస్తాలో గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు అంతా కలిసి జన్మదిన కేకును కట్ చేశారు అనంతరం ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహాకాళి స్వామి పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీధర్



బాబు తన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని విధాల కృషి చేస్తూ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని రాష్ట్రంలో ఉన్నటువంటి యువకులకు విద్యార్థులకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రితో మమేకమై అనేక పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడు మంత్రి నియోజక వర్గం తో పాటు ఈ జిల్లాను రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మాదర బోయిన రవికుమార్, దిటి బాలరాజు, కొలిపాక సుజాత, మల్లయ్య, ప్రకాష్, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, ముస్తఫా నాయిని ఓదెలు, కొప్పుల శంకర్ ఎండి యాకూబ్, దూళికట్ట సతీష్, దాసరి సాంబమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, సింహాచలం, గడ్డం శేఖర్, ఫజల్ దొంత శ్రీనివాస్, బాల రాజ్ కుమార్, కొమ్ము వేణు, దాసరి విజయ్ గౌతమ్ సతీష్ గడ్డం శీను ఘనముక్కుల తిరుపతి, మోయిద్ సన్నీ బాబుమియా, దశరథం, కుంట సది, తిరుపతి రాజిరెడ్డి, ఇండ్ల ఓదెలు కనుకుంట్ల అశోక్, ప్రవీణ్, ఆడెపు రవి, డేవిడ్ తో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టజీవుల కలం యోధుడు కామ్రేడ్ మునీర్ కు విప్లవ జోహార్లు

### ఐ కృష్ణ, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు




గోదావరిఖని టౌన్, రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్):గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం మరియు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు రామగుండం రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో కామ్రేడ్ మునీర్ సంతాప సభ ను గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.




సభకు ముందు కామ్రేడ్ మునీర్ చిత్రపటానికి పూలమాలలో వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సంతాప సభలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు సీనియర్ జర్నలిస్టు కాలమిస్ట్, మానవ హక్కుల కార్యకర్త ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు ఎం డి మునీర్ 1959 డిసెంబర్ 14 నాడు జన్మించారని పోరాటాల పురిటిగడ్డ మందమర్రిలో జన్మించిన ఆయన చిన్ననాటి నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నారని విద్యార్థి దశలోనే ఆయన విద్యార్థి సమస్యలపై ఉద్యమించారన్నారు. ఆ క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీ పోరాట ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఎండి మునీర్ 1979లో సింగరేణి ప్రాంతంలో జరిగిన పోలీస్ కాల్పుల ఘటనలో కార్మికుల వైపు నిలబడ్డారని 1980 లో మందమర్రి లో జరిగిన భూస్వామి హత్య కేసులో జైలుకు వెళ్లిన ఆయన అనేక సవాళ్లను అధిగమించి 1985లో జైలు నుండి విడుదలయ్యారు అనంతరం ఆయన విలేకరిగా ప్రాతికేయా ప్రస్తానాన్ని ఆరంభించారు. అనేక పత్రికలలో జర్నలిస్ట్ గాను తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఎండి మునీర్ సింగరేణి కార్మికుడిగా క్లర్క్ ఉద్యోగంలో చేరాడు కోల్బెల్టు ఏరియాలోని మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని ప్రాంతాలలోని బొగ్గు గని కార్మికులను బానిసలుగా చూసే అధికారులపై ఆయన తిరగబడ్డారు కార్మికులలో పోరాట చైతన్యాన్ని రగిలించాడు సింగరేణిలో ఉద్యోగాన్ని 8 సంవత్సరాల ముందుగానే వదిలేసి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలపై కథనాలు రాసి అశేష ప్రజానీకం మద్దతును సురగొన్నాడు కోల్ బెల్టు ప్రాంతాలలో అధికార పార్టీలకు ఉతమిచ్చే పత్రికలు కొనసాగుతున్న ఆ కాలంలోనే ఆయన పేదల ప్రజాపక్షం వహించి గుర్తింపు పొందాడు తెలంగాణ ఉద్యమం ముప్పేత్తున సాగుతున్న సందర్భంలో వేలాదిమంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మె కు నాయకత్వం వహించారు. ముందుండి ఉద్యమాన్ని నడిపించారు ఆయన నమ్మిన సిద్ధాంతం కొరకు చివరివరకు నిలిచాడని ఆయన మరణం కష్టజీవులకు ముఖ్యంగా ప్రాతికేయ రంగానికి తీరని లోటు అన్నారు. కామ్రేడ్ మునీర్ జోహార్లు అనిపిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప సభకు జి ఎల్ బి కే ఎస్ ( ఐఎఫ్టియు) రామగుండం రీజియన్ అధ్యక్షులు బి అశోక్ అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు ఈ నరేష్, ఐ రాజేశం, డి బుచ్చమ్మ , ఎడ్ల రవికుమార్,బండ పద్మ, రాజనర్సు, ధర్మేందర్, శ్రీనివాస్ దుర్గం పోచయ్య, సమ్మక్క, సారయ్య, నారాయణ, బానయ్య , నవీన్. తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ అలుగు వర్షిని ఐఏఎస్ ని వెంటనే సస్పెండ్ చేయాలి

### మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు వడ్లూరి శ్రీనివాస్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): దళిత బహుజన బిడ్డలను చిన్నచూపు చూస్తూ తను ఆడియో మాట్లాడిన తీరు బాధాకరం భవిష్యత్తు పిల్లలకు మంచి చదువును ఇవ్వలని ప్రభుత్వాలు పేద బిడ్డల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి విద్యను నేర్పిస్తూ ప్రపంచ స్థాయికి తీసుకుపోయిన సందర్భాలు గురుకుల పాఠశాల గత సెకరేటర్లకు ప్రైవేటు కళాశాల కంటే దీటుగా పేరు తెచ్చి పెట్టిన గురుకుల పాఠశాల విద్యార్థులు గత పోయిన ప్రభుత్వంలో పిల్లలకు అన్ని విధాల సదుపాయాలు గత ప్రభుత్వం చేసింది కానీ ఈ ప్రభుత్వం పిల్లల పట్ల చదువుల పట్ల గురుకుల పాఠశాలల పైన శ్రద్ధ వహించడం లేదు ఈ పాలకుల పిల్లలు చదువుకుంటూ తెలుసు పిల్లలతో టాయిలెట్స్ కడిగిపియడం రూములు వాషించడం కూరగాయలు కోయడం ఇలాంటి మాటలు గడుపుల పాఠశాల ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ సిగ్గుచేటు ప్రభుత్వ నిధులతో వచ్చిన కాన్సిస్టేషనుకు సంబంధించిన నిధులు ఎటు పోతున్నాయి పిల్లల పైన బాధ్యత లేని ఆఫీసర్ను వెంటనే తొలగించి మంచి అధికారిని నియమించాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిప్యూటీ సీఎం గారిని సీఎం ని కోరడం జరుగుతుంది లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం.

## ఘనంగా గురు అర్జున్ దేవ్ జీ షాహి ధీ దివాస్ వర్ధంతి వేడుకలు




తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) మే 30: గురు అర్జున్ దేవ్ జీ షాహి ధీ దివాస్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ బోయిన్పల్లి మనో వీకాస్ నగర్ గురుద్వారా అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కమిటీ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం షర్బత్ వడ్డించారు. ధనిక,పేద అనే తేడా లేకుండా ప్రతి సంవత్సరం కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా కమిటీ అధ్యక్షులు బల్వంత్ సింగ్, ప్రధాన కార్యదర్శి కె మిత్ సింగ్, ఉపాధ్యక్షులు అమర్ జీత్ సింగ్, జనరల్ సెక్రెటరీ హరిందర్ సింగ్ జాలీ, జస్వీందర్ సింగ్, జాయింట్ సెక్రెటరీ మిక్కీ తదితరులు పాల్గొన్నారు

## హెచ్.ఏ.ఎల్ లో ఘనంగా కుతాడి కృష్ణా కాకా జన్మదిన వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), మే 30: హెచ్.ఏ.ల్ గుర్తింపు యూనియన్ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గం అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కుతాడి కృష్ణా కాకా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు సి



అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు యూనియన్ ఆఫీస్ లో ఘనంగా జరిగాయి. వారికి శాలువాతో సత్కరించి పూల మాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ బాబు, ఆఫీస్ సెక్రటరి సురేష్ బాబు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వై. భాస్కర్ రావు,డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాబీ, జాయింట్ సెక్రటరీ నాగార్జున, వెంకటేష్, అజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

### పెద్ది కుమార్ ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు







హుజరాబాద్, నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) మే- 30: ఇల్లందకుంట మండల కేంద్రంలో ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరిపి, ఇల్లందకుంట మండల పక్షాన శ్రీధర్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుంచి నేటి వరకు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఘనత ఆయనదే అని అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ మరణాంతరం వారి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ విధమైన సమస్యలు ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొనియాడారు. నేడు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్రీధర్ బాబు అని, ముఖ్యంగా మానిఫెస్టో ఛైర్మన్ గా తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి వైపు నడిపించేందుకు మానిఫెస్టో తయారు చేసి అందించిన ఘనత దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మీస రాజయ్య, మ్యాదడ తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, భోగం సాయిరాం, మర్రి వీరారెడ్డి, ఆకుల రాము, బొమ్మ శ్రీనివాస్, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, మారపెల్లి వేణు, నారపల్లి వంశీ, మారపల్లి రమేష్, సరిగొమ్ముల సదానందం, రేణుకుంట్ల రవీందర్, తాడే దిలీప్, మనసాని రవి, తోట రాజు, మురహరి రాజు, మూడెడ్ల రమేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా - సీతలే రమేష్.




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా సీతలే రమేష్ ఏకగ్రీవ ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని బీర్కూర్ గ్రామ యువత ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంగా రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వడ్ల బసవరాజ్, నారం ప్రవీణ్, పెంకి రమేష్, అనిల్, భరత్,మేకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖద్దరు వెనుక కన్నీటి వ్యథ లెన్నో.. సర్పంచ్ ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చ..!!



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్): చిన్న గ్రామపంచాయతీ అయితే 15 నుండి 25 లక్షలు పెద్ద గ్రామపంచాయతీ అయితే 50 నుండి 60 లక్షలు ఖర్చుపెట్టి సర్పంచ్ గా గెలిచాక.. రాష్ట్ర ప్రభుత్వం నుండి అభివృద్ధికి నిధులు రాక పొద్దుగాల 6 గంటలకు లేసి తయారు అయ్యి.. ఈ సర్పంచ్ మనోడే మన వర్గమే మన అభిమానే అని ఏ రెండు ఏండ్లకో,మూడు ఏండ్లకో ఒక్క పని ఇస్తే దానికి అన్నీ ఐయినంక ఎంబి తీసుకోని ఉపసర్పంచ్, కార్యదర్శి ని కలిసి చెక్ రాసుకొని %బూ% కు పోతే దానికి ఫ్రీజింగ్ ఎప్పుడు వస్తాయో తెలువదు. కమిషన్ ఇచ్చి ఒక్క పని సీసీ రోడ్ లేదా ఇంకా ఏదైనా చిన్న పని ఇస్తే దానికి పైసలు బయట నుండి రెండు రూపాయలు కొన్ని గ్రామాల్లో అయితే రూ 5 కు వడ్డికి తెచ్చి ఆ పని చేపించినాక ఆ పని మొత్తం అయ్యాక ఆ పని పైసల కోసం మళ్ళీ ఆఫీసుల చుట్టూ తిరిగి ఏడాదికో వాడిని,వీడిని బతిమిలాడి చేసిన పని పైసలు మంజూరు చేస్కొని మిత్తి తెచ్చిన కాడా కట్టంగా సర్పంచికి మిగిలేది ఎం లేదు. పండగలకు నవరాత్రులకీ తెల్లారితే ఎవరు ఏమీ అడుగు తారో తేలువది, సచ్చిన సర్పంచ్ కావాలె బతికినా సర్పంచ్ కావాలె అలుమగలు కొట్లాడుకున్న సర్పంచ్ కావాలె పండుగలకు లైట్లు, కనీస వసతులు ఏర్పాటు చేపించడం కోసం జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం వాటికి సంబంధించిన బిల్ వస్తే తీసుకోవడం లేకపోతే వదిలెయ్యడం. తర్వాత ఊరిలో ఉన్న సర్పంచ్ వ్యతిరేక వర్గం వాళ్ళు చేసే తీట పనులు మాములుగా ఉండవు సర్పంచ్ ల మీద కేసులు పెట్టించడము. వీధి దీపాలు పగల గొట్టడం, గ్రామంలో రాత్రి పూట ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర కరెంట్ కట్ చేయడం నల్లాల బావి మోటార్ కాలబెట్టడం. బజారులో మంచి మోరం పోయలేదని పిర్యాదు చేయడం లాంటివి మళ్ళి వాటికి కూడా జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం మళ్ళీ రాత్రి ఎవడో ఒకడు తాగి వచ్చి కావాలని సర్పంచిని కుక్క బూతులు తిట్టడం ఇవన్నీ భరిస్తూ... ప్రభుత్వం నుండి పైసలు రాక భూమి ఉన్నోడు భూమి అమ్ముకొని, భూమి జాగా ఆస్తులు లేని వాడు ఎం పని చేస్తలేడు అని జనం చేతిలో తిట్లు తినుకుంటు బతుకుతున్నారు.. ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ సర్పంచుల రోజువారి 5 ఏళ్ల జీవితం పరిస్తితి ఇలాగే ఉంటే యువత రాజకీయాల్లోకి ఎలా వస్తది వ్యవస్థలో మార్పు ఎలా తెస్తది పనులు చెయ్యకపోతే అధికారులు సస్పెండ్ చేస్తామని బెదిరింపులు, వేధింపులు...ఈ బెదిరింపులకు, వేధింపులకు పదివి పోతాధని భయంతో, బాధతో,పరువు పోతాదాని అప్పులు తెచ్చి పనులు చేసి, అప్పుల వాళ్ళకి అప్పులు కట్టలేక మిత్తిలు కట్టలేక కుటుంబాలకు దూరంగా,ఇటు గ్రామంలోని ప్రజలతో ఉన్నట్టు లేక కుటుంభం తో ఉన్నట్టు లేక అప్పులోల్లకు సమాధానము చెప్పలేక మెంటల్ టెన్షన్ లోతో షుగర్లు, బీపీ లతో అగమై తిరుగుతున్న సర్పంచ్ లు... ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్

## నూతన దంపతులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అమూల్య కమిటీ సభ్యులు సోదరామకృష్ణ





పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్): ఈరోజు పరకాలలో పలు వివాహ కార్యక్రమంలో మహదేవ్ కన్వెన్షన్ హాల్ లో పాస్టర్ గుర్రం సంజీవ్ కుమార్ -సౌందర్య దంపతుల కూతురు సమర్పణ- కళ్యాణ్ డిపిఆర్ ఫంక్షన్ హాల్ లో బండి సుదర్శన్ గౌడ్ -మంజుల దంపతుల కూతురు అఖిల- రేణు కుమార్ లలిత కన్వెన్షన్ హాల్ లో మాజీ సర్పంచ్ పర్నేం తిరుపతిరెడ్డి గారి తమ్ముని కూతురు వర్షిని రెడ్డి- ప్రశాంత్ రెడ్డి వివాహ కార్యక్రమలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, మడికొండ శ్రీను, ఏకు రాజు, శనిగారపు నవీన్, మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హెూదా కల్పించాలి-ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వతంత్ర హెూదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డెమో అధికారి అంజయ్యకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ప్రారంభించిన వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేటి వరకు గెజిటెడ్ హెూదా కల్పించలేకపోయారని దీంతో ఈ ఆసుపత్రికి వచ్చే రోగులుగాని, వివిధ సంతకాల కోసం వచ్చే ప్రజలుగాని వేములకొండ ఆసుపత్రి పై ఆధారపడవలసి వస్తుందని వెంటనే స్వతంత్ర హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యూటేషన్ పై పంపించారన్నారు, గతంలో కూడా వేములకొండ మరియు ఆత్మకూర్లకు ఇదే రకంగా డిప్యూటేషన్ లపై పంపించడం జరిగిందని పేరుకు మాత్రమే డాక్టర్లని వారిని వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వెంటనే డిప్యూటేషన్లను రద్దుచేసి వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్,సిహెచ్ఓ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్వీపర్ మరియు నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి వెలువర్తి ఆసుపత్రి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, నాయకులు వేముల నాగరాజు,మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారెడ్డిపేటలో జోరుగా అక్రమ నిర్మాణాలు భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి పట్టించుకోని మున్సిపల్ అధికారులు



పటాన్చెరు, నియోజకవర్గం రిపోర్టర్ - భాస్కర్ (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో అక్రమ నిర్మాణాలకు అడ్డు



అదుపు లేకుండా పోతుంది. అనుమతులు గోరంత నిర్మాణాలు కొండంత అన్న చందల వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులు నిర్మాణాలను అడ్డుకోవలసిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదే అదునుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. జరిగే నిర్మాణాలపై మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. కానీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. భవన నిర్మాణాలు పూర్తయిన అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. అనుమతులు లేకున్నా వెలుస్తున్న బహుళ అంతస్తులు భవనాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు.

## పేదల కల సహకారమైన వేళ ఇంద్రమ్మ గృహాలకు శంకుస్థాపన



జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో అరుణ హౌసింగ్ ఏఈ సుజల ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన చేశారు జిన్నారం మండలానికి మొత్తం 440 ఇందిరమ్మ గృహాలు మంజూరు అయినవి అందులో మొదటి విడతగా మండలానికి 130 మంజూరు అయినవి జిన్నారం పంచాయతీకి మొదట విడతలో ఇందిరమ్మ గృహాలు 23 మంజూరు అయినవి ఎంపిక చేసిన లబ్ధిదారులకు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో అరుణ చేత ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోరబోయిన నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం పేదలకు ఇందిరమ్మ గృహాలు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని పేదవాడి సొంతింటి కల నిజం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ మాణిక్యం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పల్నాటి భాస్కర్, యువజన విభాగం నాయకుడు నరేష్ చారి, సోషల్ మీడియా అధ్యక్షుడు విష్ణుమూర్తి చారి, ప్రవీణ్,రాము, యాదగిరి,అనిల్, మల్లేశ, దానని రాములు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండ సి ఐ టి యు జెండా



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):సంఘటిత కార్మికులకు అండ సిఐటియు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు.సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ముందు జెండావిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడ్డ నాటి నుండి నిరంతరం కార్మికులకు కోసం వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడడం జరుగుతుందని అన్నారు.కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను అధికారంలో ఉన్న పాలకవర్గాలు చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమ ను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు చేసే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు,అనంతరం కార్మికులుస్వీట్లు స్వీట్ల పంపిణీ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజాదారపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ మండల నాయకులు కొండ నరసింహ,ఉక్కుర్తి రాములు,ఎడవల్లిఎల్లమయ్య,అమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య,గాడి పెల్లి నరసింహ, వీరస్వామి, ఎల్లయ్య, తాళ్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బేర్రిపోతుల రంజిత్కు సన్మానం.



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): టి పి సి సి సోషల్ మీడియా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ నేహాల్ మరియు టిపిసిసి పరకాల నియోజవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో 17వ డివిజన్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జెరిపోతుల రంజిత్కు పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య చేతుల మీదుగా ఐదు లక్షల ఇన్సూరెన్స్ పాలసీని మరియు ఐడి కార్డును మరియు డైరీ ను అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి 17 వ డివిజన్ కో-ఆర్డినేటర్ రంజిత్కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, మునుముందు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ సోషల్ మీడియా వ్యాప్తంగా ప్రజల్లో ప్రభుత్వ చేపడుతున్న

# ఘనంగా జరిగిన కొలిపాక వారి వివాహ వేడుకలు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్):పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి లోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో కొలిపాక బాపు, శంకరమ్మ దంపతుల కుమారుడైన సీనియర్ ఐ ఎన్ టి యు సి నాయకుని కుమారుని కొలిపాక ప్రవీణ్ రవళిక నూతన దంపతులను శుక్రవారం రోజున గోదావరిఖనిలో పలువురు పార్టీ నాయకులు మహంకాళి స్వామి, కౌశిక హరి, కందుల సంధ్యారాణి, తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించినారు.

# తాటి చెట్టుపై నుండి జారీ పడి గీత కార్మికుడు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన వ్యక్తి కొమ్మ గాని వెంకటేష్(47) తాటిచెట్టు పై నుండి జారీ కిందపడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన వెల్వర్తి మొగిలిపాక గ్రామాల మధ్య శుక్రవారం చోటుచేసుకుంది,108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం వెలువర్తి గ్రామానికి చెందిన కొమ్మగాని వెంకటేష్ (47 )రోజువారి మాదిరిగా ఉదయం తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు, స్థానికులు 108 సమాచారం ఇవ్వగా పట్టణ స్థలానికి చేరుకొని భువనగిరి ఏరియా హాస్పిటల్ తరలించారు.డాక్టర్లు పరీక్షించి అప్పటికే అతను మృతి చెందాలని తెలిపారు. మృతుని భార్య కొమ్మ గాని పద్మ ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.

# కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



హుజురాబాద్, నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) మే- 30: కమలాపూర్ మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోనైనది ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి-రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్, పోడేటి బిక్షపతి, కొండపాక మనీష్, మార్కెట్ డైరెక్టర్ మిల్కూరు శ్రీనివాస్, మాట్ల రవీందర్, పెరుమాండ్ల పరుశరాములు, విష్ణు దాసు, వంశీధర్ రావు, పైసా శరత్, ఆడపు శ్రీకాంత్, దర్మల శ్రీకాంత్, గూడెపు మొగిలయ్య, డాక్టర్ యుగంధర్, డాక్టర్ రాజు, ఆన్ కార్ అశోక్, మస్న చంద్రశేఖర్, మాట్ల రాజేష్, వైనాల వంశీ తదితరులు పాల్గొని రాష్ట్ర మంత్రిగా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న శ్రీధర్ బాబు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరారు.

# ప్రజా సంక్షేమానికి స్వచ్ఛంద సంస్థలు వారధి - ఏసీపీ మాధవి




హుజురాబాద్, నియోజకవర్గం ప్రతినిధి దిడ్డి మధు (శుభోదయం న్యూస్) మే- 30: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు పూర్తిగా చేరాలంటే అధికార యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని హుజురాబాద్ ఏసీపీ మాధవి అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. శుక్రవారం హుజురాబాద్‌కు నూతనంగా వచ్చిన ఏసీపీ మాధవిని పీవీ సేవా సమితి ప్రతినిధులు, సిద్ధార్థ నగర్ సొసైటీ అధ్యక్షులు సాగి వీరభద్ర రావు ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఏసీపీ మాధవిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీవీ సేవా సమితి, సిద్ధార్థ నగర్ అధ్యక్షులు తూము వెంకట రెడ్డి, సాగి వీరభద్ర రావు, బి. మనోజ్, విశ్రాంత పీడీ రాజి రెడ్డి, మురికి గౌరీశంకర్, సీడ్స్ సంపత్ రావు, బిల్డర్ శ్రీనివాస్ రావు, ముక్కెర కన్నయ్య, దొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా అల్పాహారం పంచిన యూత్ కాంగ్రెస్ నాయకులు



హుజురాబాద్, నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) మే-30: జమ్మికుంట పట్టణ కేంద్రంలో వీణవంక రోడ్డు వైపు న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశానుసరం యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు 56 వ జన్మదిన వేడుకలు అల్పాహారం పంచి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాని, జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురు సదయ్య, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం మహమ్మద్, ముద్దమల్ల రవి, జమ్మికుంట మండల మాజీ ఉపాధ్యక్షులు పొనగంటి రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మరియు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్, బుర్ర కుమార్, యాట్ల అశోక్ , తిరుపతి, శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్య, నవీన్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ, మైస సురేష్, పాతకాల ప్రవీణ్ లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తెలంగాణ పేద ప్రజానీకానికి రానున్న రోజుల్లో అనేక అభివృద్ధి ఫలాలు అందించి తెలంగాణ భవిత నీ మార్చే విధానం కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సన్నీ, రోమల రాజకుమార్, పాతకాల రమేష్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాచపల్లి సాగర్, జావేద్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి వెంకటేష్,సూర్య రెడ్డి, సమ్మయ్య మొలుగూరి, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్బంగా జమ్మికుంట శివాలయంలో అన్నదానం





హుజురాబాద్, నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) మే- 30: ఈరోజు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మలగుడిలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది అదే విధంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ తో పాటు టిపిసిసి కార్యదర్శి సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలిగురి సదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పాతకాల అనిల్, బుర్ర కుమార్ గౌడ్, మండ అశోక్, పోతుల శ్రీనివాస్, %×చీుఖజ% మాజీ నాయకులు లింగారావు, పిట్టల రమేష్, సలీం, పంజాల అజయ్, మండల నాయకులు దొగ్గల భాస్కర్, తిరుపతి శ్రీనివాస్, మ్యకమల్ల అశోక్, ఎస్సీ సెల్ నాయకులు ప్రభుదాస్,అల్లం చంద్రయ్య, శ్రీపతి నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# సబ్-జూనియర్ బాలికల ఓపెన్ హాకీ సెలెక్షన్లు



**హుజురాబాద్, నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) మే- 30: సబ్-జూనియర్ బాలికల విభాగానికి సంబంధించిన ఓపెన్ హాకీ సెలెక్షన్లు జూన్ 1 వ తేదీ ఆదివారం ఉదయం 8:00 గంటలకు సికింద్రాబాద్‌లోని ఆర్.ఆర్.సి. రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తిరునగరి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సెలెక్షన్లలో పాల్గొనదలచిన బాలికలు తప్పనిసరిగా తమ పేరును మే 31 సాయంత్రం లోపు ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తో సంబంధిత జిల్లా హాకీ అసోసియేషన్ ఇన్‌చార్జి కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. సెలెక్షన్లకు హాజరయ్యే బాలికలు గుర్తింపు పత్రంగా ఆధార్ కార్డు లేదా సంబంధిత ఐడీ కార్డును వెంట తీసుకురావలసిందిగా వారు తెలిపారు.**

# ఆర్టీఐ దరఖాస్తును తిరస్కరించిన పంచాయతీ కార్యదర్శి, జిల్లా అధికారిపై కేసు నమోదు హుజురాబాద్ కోర్టు ఆదేశాలు






హుజురాబాద్, నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) మే- 30: సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ప్రకారం దాఖలైన ధరఖస్తూ పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శి, జిల్లా పంచాయతీ అధికారి పై హుజురాబాద్ కోర్టు ఆదేశాలతో కేసు నమోదు అయ్యింది.,ఇల్లంతకుంట మండలానికి చెందిన మల్యాల గ్రామపంచాయతీ నివాసి వేముల తిరుపతి ( (కొమురయ్య) 2023 మే 18 న గ్రామపంచాయతీ కార్యాలయానికి పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టు చేసితే పంచాయతీ కార్యదర్శి పోస్టును తిరస్కరించడంతో, అది తిరిగి తిరుపతికి వచ్చిన వెంటనే అ రిజిస్టర్ పోస్ట్ చూడగా రిజిస్టర్ పోస్ట్ పై పంచాయతీ కార్యదర్శి"రిఫ్యూజ్" రాసి ఉండడము చూసి అ తరువాత ఈ విషయాన్ని 2023 జూన్ 5 న జిల్లా పంచాయతీ అధికారి వద్ద ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తిరుపతి ఆవేదన వ్యక్తం చేశాడు. తదనంతరం న్యాయవాది ఆడెపు లింగమూర్తిని సంప్రదించి, హుజురాబాద్ రెండవ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేశారు. కేసు వాదనలు పరిశీలించిన కోర్టు, అప్పటి పంచాయతీ కార్యదర్శి మట్ల రాజేష్ (ఏ 1), జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య (ఏ 2)పై కేసు నమోదు చేయాలని ఇల్లంతకుంట పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అనుగుణంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నం. 67/2025గా కేసు నమోదు చేశారు.ఈ విషయాన్ని న్యాయవాది ఆడెపు లింగమూర్తి మీడియాకు వెల్లడించారు.

# బీర్కూర్ పి.హెచ్.సి నీ తనికీ చేసిన జిల్లా వైద్య అధికారి. పేదల కల సహకారమైన వేళ ఇంద్రమ్మ గృహాలకు శంకుస్థాపన



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనికి చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్. ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీలేఖ డాక్టర్ గిరీష్ సి హెచ్ ఓ రవీందర్ స్టాఫ్ నర్స్ మమ్మది సూపర్వైజర్ నరసమ్మ ఎల్టివిటల్ అటెండర్ ప్రభు ఫార్మసిస్ట్ సంతోష్ ఆయుష్ ఫార్మసిస్ట్ మౌనిక ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# పురుషోత్తపట్నంలో దేవాలయాల పునర్ నిర్మాణాల నిమిత్తం భోగాల శ్రీనివాస్ రెడ్డి 2,16,116 రూపాయల ఆర్థిక సహాయం

: అల్లూరిసీతారామరాజు జిల్లా, ఎటపాకమండలం పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జీవ శిలా ధ్వజస్తంభ మరియు, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమాల నిమిత్తం భోగాల శ్రీనివాస్ రెడ్డి 2,16,116 రూపాయలను ఆర్థిక సహాయంగా , పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారికి ఇవ్వడం జరిగింది. సొంత ఊరి మీద ఉన్న మమకారంతో ఊరికి ఏదో ఒకటి చేయాలని అనుకుంటున్న సమయంలో, దేవాలయాల పునర్నిర్మాణాల నిమిత్తం ఈ ఆర్థిక సహాయం చేయడం తనకు చాలా సంతోషాన్నిచ్చింది అని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, కుందురు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, మోర్తాల రామిరెడ్డి, రాయపాటి రాధాకృష్ణ, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పుట్టి శ్రీనివాసరావు, సా రెడ్డి, ఏడుకొండలు రెడ్డి, విజ్జగిరి రాంబాబు, సా రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యం

: మండలంలోని గుమ్లాపూర్ నుండి చిట్యాలపల్లి వరకు 4.44 కోట్ల రూపాయల నిధులతో నిర్మించే తారు రోడ్డు పనులకు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా చేపడుతున్నామని రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల జిల్లా కేంద్రానికి దూరం తగ్గడంతో పాటు విద్యార్థులకు, రోజువారి కూలీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరి మహేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, నిజానపురం చందు, మునిగల రాజేందర్, గుర్రం రమేష్, ఆకుల సురేష్, కనుమల రాజశేఖర్,మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు అధికారులు, గుమ్లాపూర్ చిట్యాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులకు ఎప్పుడు అండగా ఉంటాం...

ఏలూరు జిల్లా టీడీపీ కార్యకర్త సతీష్ కి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామానికి చెందిన,వేల్పుల.సతీష్ అనారోగ్యంతో విజయవాడ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను ద్వారా తెలుసుకున్న. శాసనసభ్యులు రోషన్ కుమార్ ఐసీయూ వైద్యులతో మాట్లాడి వేల్పుల సతీష్ కి మంచి వైద్యం అందించాలని సూచించారు.అనంతరం సతీష్ కు అండగా నిలిచిన కొణిజర్ల గ్రామస్థుల 12400/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈకార్యక్రమంలో విజయవాడ వెళ్లిన పల్లి శ్రీను,గాలంకి కుటుంభరావు,సోదిమళ్ళ విజయ భాస్కరరావు,పచ్చిగోళ్ల పండు, యాదాల చిట్టిబాబు,పచ్చిగోళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కటైనా అమలు చేశారా..? అన్నీ కట్టు కథలే..!




**అమరావతి,:** కడప జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. జూన్ 4న రాష్ట్ర వ్యాప్తంగా “వెన్నుపోటు దినం”గా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా ఈ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు. జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, స్థానిక అధికారులకు దీనిపై వినతి పత్రాలు సమర్పించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మోసాలకు, కుట్రలకు, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబే అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలను బలహీనపరిచే పని ఆయన ఎప్పుడూ చేస్తారు. ఎన్నికల హామీలు అన్ని అబద్ధాలు. సూపర్ సిక్స్ అని చెప్పిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను బయపెట్టి, బెదిరించి మహానాడుకి తరలించారు. ఇది మహానాడు కాదు.. అబ్బా కొడుకుల డబ్బా నాడు అంటూ ఘాటుగా స్పందించారు. ప్రజలకు ఏమీ మేలు చేయలేదు.. కేవలం జగన్ భజన తప్ప ఫలితాలేమీ లేవు.. కొత్తగా ‘ఆరు శాసనాలు’ అనే పేరుతో మరోసారి కట్టు కథలు వినిపిస్తున్నారని విమర్శించారు. అలాగే ఇతర నాయకులతో పోలిస్తే వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్ నాయకత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించడంలో మహానేత వైఎస్సార్ పాత్రను మరువలేం. తర్వాత ఆ స్థాయిని జగన్ అందుకున్నారు. కానీ, చంద్రబాబుని చెప్పుకుంటే ఒక్క మంచి పథకం కూడా గుర్తుకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఈ సమావేశం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలతో పాటు, జూన్ 4న జరగబోయే నిరసన కార్యక్రమాలకు రంగం సిద్ధం చేసినట్లు స్పష్టం చేసింది.

## “అలా జరిగితే పాకిస్తాన్ 4 భాగాలుగా విడిపోయేది”..



**న్యూఢిల్లీ,:** 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ”1971లో మన భారత నేవీ పాకిస్తాన్ రెండుగా విభజించింది, ఆపరేషన్ సిందూర్‌లో నావికాదళం తన పూర్తి బలాన్ని ప్రదర్శించి ఉంటే, పాకిస్తాన్ ఇప్పటికే రెండు కాదు, నాలుగు భాగాలుగా విడిపోయేది” అని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఆపరేషన్ సిందూర్ కేవలం వార్మ్-అప్ మాత్రమే అని పాకిస్తాన్‌ని హెచ్చరించారు. పాక్ ఏదైనా మళ్లీ దుశ్చర్యకు పాల్పడితే, ఈసారి నేవీ కూడా రంగంలోకి దిగుతుందని, అప్పుడు పాకిస్తాన్‌కి ఏం జరుగుతుందో దేవుడికే తెలుసని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ నేవీ చాలా వేగంగా, నిర్ణయాత్మకంగా స్పందించిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన 96 గంటల్లోనే సముద్రంలో మన బలగాలు మోహరించాయని, సర్ఫేజ్ టూ సర్ఫేజ, సర్ఫేజ్ టూ ఎయిర్ మిస్సైళ్లను విజయవంతంగా పరీక్షించామని చెప్పారు. సుదూర లక్ష్యాలను ఖచ్చితత్వంతో దాడులు చేయడం భారతదేశ సంకల్పం, సంసిద్ధతకు స్పష్టమైన సంకేతం అని, ఇది పాకిస్తాన్‌ని రక్షణాత్మక వైఖరిలోకి నెట్టిందని అన్నారు.

## పాకిస్తాన్ వైమానిక స్థావరాలను నిమిషాల్లో నాశనం చేశాం..



**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత దళాలు నిమిషాల్లోనే పాకిస్తాన్ లోని వైమానిక స్థావరాలను నాశనం చేశామని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. ఇది న్యూ ఇండియా అని, భారత్ తన బలాన్ని ప్రదర్శించిందని ప్రధాని శుక్రవారం బీహార్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ అన్నారు. ఉగ్రవాద దాడి మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటామని గతంలో తాను హామీ ఇచ్చానని, ఉగ్రవాద ప్రధాన కార్యాలయాలను ధ్వంసం చేసి వాగ్దానాన్ని నిలబెట్టుకున్నానని చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత బీహార్ గడ్డపై నుంచి నుంచి ప్రధాని మాట్లాడుతూ.. ‘‘ ఉగ్రవాదులు, వారి మద్దతుదారులు ఎక్కడ ఉన్నా విడిచిపెట్టం, భూమి అంచుల వరకు వేటాడుతాం” అని ప్రకటించారు. ”పహల్గామ్ సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత నేను బీహార్‌కు వచ్చాను మరియు ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేస్తామని బీహార్ నేల నుండి దేశానికి హామీ ఇచ్చాను. వారికి ఊహకు అందని శిక్ష విధించబడుతుందని నేను చెప్పాను. ఇప్పుడు నేను బీహార్‌కు తిరిగి వచ్చాను, నా వాగ్దానాన్ని నెరవేర్చాను. పాకిస్తాన్‌లో కూర్చుని మన సోదరీమణుల సిందూరాన్ని నాశనం చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకున్నాం. మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను శిథిలాలుగా మార్చింది. పాకిస్తాన్, ప్రపంచం సిందూర్ శక్తిని చూసింది” అని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, ఉగ్రవాదం తిరిగి తలెత్తడానికి ప్రయత్నించినప్పుడల్లా దానిపై దాడి చేస్తూనే ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ”ఆపరేషన్ సిందూర్‌లో శత్రువులు భారత్ బలాన్ని చూశారు. మన అంబులపొదిలో ఒకే ఒక బాణం ఉందని అర్థం చేసుకోవాలి, ఉగ్రవాదం ముగిసే వరకు ఈ పోరాటం ముగియదు. ఉగ్రవాదం మళ్లీ తలెత్తితే, భారత్ దానిని అణిచివేస్తుంది’’ అని ఆయన అన్నారు.

## సింధు జలాలపై పాక్ ఆర్మీ చీఫ్ హెచ్చరిక.. “రెడ్ లైన్” అంటూ..



**న్యూఢిల్లీ,:** పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సింధూ జలాలను ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ నీటి సమస్యపై ఎప్పుడూ రాజీపడదని అన్నారు. ఎందుకంటే, దేశంలో 24 కోట్ల మంది ప్రజల ప్రాథమిక హక్కులతో ఇది ముడిపడి ఉందని చెప్పారు. గురువారం, పాకిస్తాన్‌లోని పలు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్స్, ప్రిన్సిపాల్స్, ఇతర ఉపాధ్యాయులు, విద్యావేత్తలతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ఎప్పటికీ భారత ఆధిపత్యాన్ని అంగీకరించదని చెప్పారు. ”పాకిస్తాన్‌కి నీరు అనేది రెడ్ లైన్ అని, 240 మిలియన్ల పాకిస్థానీల ప్రాథమిక హక్కుపై మేము ఎలాంటి రాజీని అనుమతించము” అని అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేయడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బలూచిస్తాన్‌లోని ఉగ్రవాదులకు భారతదేశం మద్దతు ఇస్తుందని, ప్రావిన్స్‌లో అశాంతిలో పాల్గొన్న ఉగ్రవాదులకు బలూచ్‌లతో సంబంధం ఉందని మునీర్ పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత భారత్ 1960 నాటి సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపేసింది. అయితే, ఈ చర్యను పాకిస్తాన్ ”యాక్ట్ ఆఫ్ వార్”గా అభివర్ణించింది. సింధూ జలాలపై పాకిస్తాన్ లోని పలువురు నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీ చాలా స్పష్టంగా నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని పాకిస్తాన్‌కి చెప్పాడు. ఉగ్రవాదం ఆపితేనే సింధూ జలాలు వస్తాయని అన్నారు.

# ప్రమాదంలో న్యాయవ్యవస్థ



దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా బలహీనపడింది. ప్రజల ప్రాతినిధ్యం అంతకంతకూ నామ మాత్రంగా మారి పోయింది. అధ్యక్ష తరహా పాలనను బీజేపీ కోరుతున్నదంటే అది నియంతృత్వం నెల కొల్పటానికే. దాని రాజకీయ దృక్పథం సమానత్వానికి, సమాన అవకాశాలకు, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. అధి కారాన్ని అడ్డం పెట్టుకుని గత పదకొండేం డ్లుగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్నది. అందులో భాగమే ఇటీవల కాలంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థపై మోడీ- ఆయన పరివారం దాడి. తమిళనాడు శాసనసభ ఆమోదం పొందిన పది బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవటం సరికాదని, మూడునెల్లలోపు ఏ విషయమైనా తేల్చిచెప్పాలని ఏప్రిల్ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది, ఆ బిల్లులను ఆమో దించింది. 415 పేజీల తీర్పులో సమైక్య స్వభావం గల రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు గరిష్టంగా మూడు నెలల్లోపు ఆమోదించ టమో లేదా తిప్పి పంపిచడమో చేయాలని, అయితే వెనక్కి పంపితే తగిన కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాక గవర్నర్ల వ్యవహార శైలిపై రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించ వచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. వాస్తవానికి దేశ సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగం సమైక్య స్వభావాన్ని , రాష్ట్రాల హక్కులను పరిరక్షిస్తూ తీర్పు ఇచ్చింది. గవర్నర్ చేసిన తప్పులను సరిచేసింది. గవర్నర్లు రాజ్యాంగ సహకార సమైక్య వ్యవస్థను పరిరక్షిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి అలాకాకుండా మొదటి నుండి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మగా మారి రాష్ట్రాల్లో వేరే ప్రభుత్వాలు ఉన్నప్పుడు కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా, రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకోవడం చేస్తున్నారు.1967 తర్వాత అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు అధికారంలోకి రావడంతో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, వనరుల మధ్య తరచూ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా 1983 తర్వాత అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడంతో వివాదాలు మరింత ముదిరాయి. దీంతో కేంద్ర రాష్ట్ర సంబంధాలు పరిశీలించి, మంచి సలహాలు, సమ న్వయం కోసం 1970లో తమిళనాడు ప్రభుత్వం రాజమన్నార్ కమిషన్ వేసింది.1973లో పంజాబ్‌లో అకాలీదళ్ ప్రభుత్వం 1973లో ఆనందపుర సాహెబ్ తీర్మానం చేసింది. ఇందిరాగాంధీ 1983లో సర్కారియా కమిషన్, తర్వాత వాజ్‌పేయి పూంచ్ కమిషన్లు వేశారు. ఈ కమిషన్లు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, ఆదాయ వనరుల పంపిణీపై మంచి సలహాలు, సూచనలిచ్చాయి. కానీ ఇవన్నీ బుట్ట దాఖలయ్యాయి. రాష్ట్రాల్లో గవర్నర్ల మితిమీరిన జోక్యం ఎక్కువైంది. రాష్ట్రపతి పాలన విధించే నిబంధన 356 దుర్విని యోగమైంది. ఉమ్మడి ఏపీలో అప్పటి గవర్నర్ రామ్‌లాల్ ప్రజాస్వామికంగా ఎన్నికైన ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియ మించారు. అలాగే 1994లో కర్నాటకలో బొమ్మరు ప్రభు త్వాన్ని గవర్నర్ సిఫార్సులతో రాష్ట్రపతి పాలన విధించారు.ఈ పరిణామాలను న్యాయస్థానాలు ఆక్షేపించాయి. గవర్నర్లు రాజ్యాంగబద్ధ అధికారాలను అపహస్యం చేయరాదని ,రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు కాపా డాలని హితవు పలికాయి. ఇక ప్రస్తుత విషయానికొస్తే తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి బిల్లులు అట్టిపెట్టుకోవడంపై కోర్టు తీర్పు వెలువడగానే ఉప రాష్ట్రపతి ధన్కర్ ”న్యాయవ్యవస్థ కంటే చట్టసభలే ఎక్కువ అని, రాష్ట్రపతి నిర్ణయాలను కోర్టులు అక్షేపించటం సరికాదని” సుప్రీం కోర్టు తీర్పుపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునిబంధన 142 ప్రకారం పద్నాలుగు అంశాలతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఇదంతా కేంద్రంలోని బీజేపీ సర్కార్ కనుసన్నల్లోనే జరిగిందనేది వాస్తవం! మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్య మూలస్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, చివరకు న్యాయ వ్యవస్థను కూడా తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకే సవాల్ విసరటం, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయాలను ప్రశ్నించడం ముమ్మాటికి సరైనది కాదు. రాష్ట్రపతి ప్రశ్నలపై పరోక్షంగనైనా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవారు స్పందించారు. ”మన ప్రజాస్వామ్య దేశంలో ఏ వ్యవస్థ గొప్పది కాదని భారత రాజ్యాంగం మాత్రమే సర్వోన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో కీలక స్తంభాలైన శాసన, కార్యనిర్వాహక ,న్యాయ వ్యవస్థలు మూడు సమానమే”నని అన్నారు. ఈమూడు పరస్పరం గౌరవించు కోవాలని స్పష్టం చేశారు. చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని అయితే అవి రాజ్యాంగ పరిధిలో ఉండాలని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని, రాజ్యాంగమే అత్యున్నతమైనదని తేల్చిచెప్పారు. ఈ విషయం 1973లో కేశవనంద భారతి కేసులో పదమూడు మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం కూడా ఇదే స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కూడా పలు వేది కలపై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ న్యాయమూర్తుల మాటలు ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం సడలకుండా చేశాయనడంలో సందేహం లేదు. ఇక రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలకు న్యాయమూర్తులు తీర్పులోనే సమాధానమిచ్చారు. 2016లో రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై మూడు నెలల కాల పరిమితి విధిస్తూ హెూం వ్యవ హారాల శాఖ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ( మెమోరాండం) అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి మూడు నెలల్లోగా ఆమోదించాలనే గడువు ప్రకారం తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ తీర్పు భారత రాజ్యాంగాన్ని, సమైక్య స్ఫూర్తిని , రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాపాడిందని, ఇది ఎంతో ఆదర్శవంతమైన తీర్పు అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తిరుపతిలో ఇటీవల పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రశంసించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాదని న్యాయవ్యవస్థ పైనే రాష్ట్రపతి ప్రశ్నలు సంధిస్తున్న పరిస్థితులు నేడు దేశంలో ఉన్నాయని ఆయన బాధపడ్డారు. రూపంలో ఆది నుండి భారతదేశం ప్రజాస్వామికం కానీ, సారంలో నియంతృత్వంగా ఉంది. మరి ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాంగంపైనే దాడి మొదలు పట్టింది. ఈ పార్టీ మాతృ సంస్థ ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని అంగీకరించదు. సనాతన ధర్మం, మనస్మృతి వీరికి శిరోధార్యం. రాజ్యాంగ ఆశయాలు, విలు వలకు కాషాయ నేతలు కట్టుబడరు. మన రాజ్యాంగ ఆశయాలు, విలువలు ప్రజలకు అందకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు.”1950 జనవరి 26 మనం వైరుధ్యాల్లోకి ప్రవేశిస్తున్నాం.రాజకీయాల్లో సమానత్వం కానీ సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని మనం పరిష్కరించకపోతే అసమానత్వంతో బాధ పడుతున్న ప్రజలు ఈవ్యవస్థలను బద్దలు కొడతారు” అని అన్నారు. ఏమైనా బలమైన సామాజిక ఉద్యమాల ద్వారానే రాజ్యాంగ ఆశయాలు, విలువలు, హక్కులు రక్షించబడతాయి.

# ముందస్తు రుతుపవనాలు మేలేనా?



నైరుతి పవనాలు వేగంగా ప్రవేశించడం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువగానే వర్షపాతం ఉంటుందని, వ్యవసాయ రంగానికి అధిక ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నారు. అయితే వ్యవసాయ దిగుబడులు ఒక్క రుతుపవనాలపైనే కాకుండా అనేక అంశాలపై ఆధారపడి ఉంటున్నాయి. వాతావరణ పోకడలో మార్పులు సుదీర్ఘకాల సవాళ్లకు దారితీయవచ్చు. అయితే ఈ సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నెలవారీ బులెటిన్‌లో వెలువడిన పరిశోధన నివేదిక వాతావరణ క్రమ రాహిత్యాలు సాధారణ స్థాయిల నుంచి వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో ఎలా విచలనం కలిగిస్తాయో వెల్లడించింది. వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా కూరగాయల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగే అవకాశం ఉంటుందని నివేదిక అంచనా వేసింది. 2014 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు లభించిన డేటా ఉపయోగించి ఆహార ధరల్లో నిలకడ ఉండదని, ముఖ్యంగా ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ఫలితంగా సరఫరా అస్తవ్యస్తంతో కూరగాయల ధరలు బాగా పెరిగిపోతాయని పేర్కొంది. వర్షపాతం మార్పుల కన్నా ఉష్ణోగ్రతల మార్పులే తీవ్ర ప్రభావం చూపిస్తాయి. వాస్తవ అంచనా ప్రకారం ఒక యూనిట్ ఉష్ణోగ్రత పెరిగితే వెజిటబుల్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) 1.3% వంతున నెలనెలా పెరిగిపోతుంది. అలాగే వర్షపాతంలో ఒక యూనిట్ పెరిగితే సిపిఐ 1.24 శాతం పెరిగిపోతుంది. 2022 నుంచి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఉష్ణోగ్రత విఘాతాలు పంటలు పెరిగే కీలక సమయాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు అంతగా నిల్వ ఉండని ఆహార పంటలపై వ్యతిరేక ప్రభావాన్ని చూపించాయని ఈ ఏడాది ఎకనామిక్ సర్వే కూడా స్పష్టం చేసింది. తృణధాన్యాలు, పప్పుధాన్యాలకు భిన్నంగా కూరగాయల దిగుబడుల కాలం తక్కువగా ఉంటుంది. అకస్మాత్తుగా వాతావరణంలో తేడాలు కనిపిస్తే అత్యంత దుర్బల పరిస్థితిని ఎదుర్కొంటాయి. వడగాడ్పులు పెరిగితే అత్యధిక ఉష్ణోగ్రతలతో పంటలకు నీటి ఒత్తిడి పెరిగి దిగుబడులు తగ్గుతాయి. ఈలోగా అకాల వర్షాలు, వరదలు, కోతకు వచ్చే పంటలకు విపరీత నష్టాన్ని కలిగిస్తాయి. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు ఎదురై పంటలకు విపరీత నష్టాలు సంభవిస్తుంటాయి. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు సంబంధించి ఆహార ఉప పంటలలో కూరగాయల అధిక ధరలు తక్షణం ద్రవ్యోల్బణం అధికస్థాయిలో పెరిగిపోడానికి దారితీస్తుంది. ఉదాహరణకు ఎల్‌నినో సంవత్సరంగా గుర్తింపబడిన 202324 లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై అస్థిర వర్షపాతం సంభవించింది. దాంతో దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయాల దిగుబడి బాగా తగ్గిపోయింది. అత్యంత అవసరాలైన టొమాటో, ఉల్లి, వెల్లుల్లి ధరల్లో అధిక ద్రవ్యోల్బణం కనిపించింది. పండ్ల దిగుబడి బాగా ఉన్నా తోటల ఉత్పత్తులపై ఈ ప్రభావం పడింది. ప్రపంచం మొత్తంమీద కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో భారత్ రెండోస్థానం వహిస్తోంది. గత కొన్నేళ్లుగా ఉద్యానవనాలు, తోటల దిగుబడులు నిదానంగా పెరుగుతున్నాయి. అయితే వాతావరణ మార్పులతో అకస్మాత్తుగా ఉత్పత్తి దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. ఇది చివరకు వినియోగదారులను ఆశాభంగం కలిగించడమే కాక, ముఖ్యంగా చిన్నతరహా, సామాన్య రైతుల ఆదాయం కూడా తగ్గిపోతోంది. అసమాన ప్రకృతి స్వభావం వల్లనే ధరల్లో నిలకడ లేకుండా పోతోంది. పరిస్థితులు సాధారణమైనా ధరలు తగ్గడం లేదు. విచ్ఛిన్నమైన సరఫరా గొలుసులు, పంట తర్వాత అధిక నష్టాలు, కోల్డ్ స్టోరేజి సామర్థం తగినంతగా లేకపోవడం ఈ దుర్బలత్వానికి కారణమని చెప్పవచ్చు. అందువల్ల ఈ సమస్యల పరిష్కారానికి అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే పంట రకాలను స్వీకరించవలసి ఉంది. అలాగే అత్యధిక వేడిని, కరువును తట్టుకునే కూరగాయల రకాలను విస్తరింప చేయాలి. ఈ మేరకు అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ సహకారం తీసుకోవాలి. తెగుళ్లను తట్టుకునే, వాతావరణ మార్పులను ఎదుర్కొని నిలబడగలిగే అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలపై జాతీయ మిషన్ పరిశోధనలు సాగిస్తోంది. దీనివల్ల ఆహార భద్రత లభిస్తుంది.ఈ జాతీయ మిషన్ కోసం 202526 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని అత్యధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులు స్వీకరించడం ఎంతో అవసరం. దీంతోపాటు మార్కెట్ అనుసంధానం, రవాణా, నిల్వకు తగిన గిడ్డంగులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ఇవన్నీ విస్తృతం చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో సేద్యంలో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ వంటి దేశాలు అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నాయి. ఈ దేశాలు అనుసరిస్తున్న గ్రీన్‌హౌస్ కూరగాయల సాగును అమలు చేస్తున్నాయి. ఇటువంటి అత్యంత ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. గ్రీన్‌హౌస్ అనేది పండ్లు, కూరగాయలకు రక్షణ కల్పించే గాజు లేదా ప్లాస్టిక్‌తో కూడిన అపారదర్శక బాహ్యకవచం. ఇది మొక్కల పెరుగుదలకు దోహదం చేసే, పర్యావరణ ప్రమాదాలనైనా నియంత్రిం చే రక్షిత ప్రదేశం. క్రిమికీటకాల నుండి, తెగుళ్ల నుండి ఈ గ్రీన్ హౌస్ పద్ధతిలో రక్షణ లభిస్తుంది. అలాగే భారీ వర్షాల నుండి, పెనుగాలుల నుండి కవచంలా గ్రీన్‌హౌస్ సీలింగ్ కాపాడుతుంది. ఇటువంటి ఆధునిక విధానాల వల్ల వాతావరణ ప్రతికూలతలు తేలికవుతాయి. ఏడాది పొడుగునా నికరమైన దిగుబడులు వస్తాయి. చివరకు ధరలు నిలకడగా ఉండి వినియోగదారుల సంక్షేమంతోపాటు రైతుల ఆదాయానికి కూడా భద్రత లభిస్తుంది. వ్యవసాయం లాభసాటిగా సాగాలంటే గ్రీన్‌హౌస్, హైడ్రోపోనిక్, ఆక్వాపోనిక్ వ్యవసాయం వంటి ఆధునిక పద్ధతులను మనదేశంలో అవలంబించడం ఎంతైనా అవసరం.

# జి.ఓ నెం. 3ను పునరుద్ధరించాలి



ఆదివాసీ సమాజాన్ని, ఆదివాసీ అస్తిత్వాన్ని, ఆదివాసీ ఆత్మగౌరవాన్ని అంతం చేసేందుకు ఏజెన్సీలోకి వలసవాదులు, గిరిజనేతరులు క్రమక్రమంగా ఏజెన్సీ హక్కులు, చట్టాలను కాలరాస్తూ అన్ని విధాలుగా కొల్లగొడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు దక్కవలసిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సైతం ఆక్రమిస్తూ ఆదివాసుల నోటి దగ్గర ఉన్న కూడు కూడా లాక్కుంటున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఏజెన్సీ 5వ షెడ్యూల్ భూభాగంలో అడవి బిడ్డల హక్కులను, భూములను, రిజర్వేషన్లను దర్జాగా అనుభవిస్తున్నారు. ఏజెన్సీలో జి.ఒ నెం. 3 సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టును ఆశ్రయించి సామాజిక న్యాయాన్ని సమాధి చేశారు. ఆదివాసులు, అడవి బిడ్డలు నాగరికత సమాజానికి దూరంగా జీవిస్తూ అనుక్షణం దినదిన గండంగా తమ మనుగడ కోసం, అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆనాటి ఆదివాసీల పోరాటాలను చూసి చలించిపోయి ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. 1986 సంవత్సరంలో జి.ఒ నెం. 275ను జారీ చేశారు. ఆదివాసీ, అడవి బిడ్డలకు 100% రిజర్వేషన్ అవకాశాన్ని కల్పిస్తూ మరో 18 జిఒలను కూడా జారీ చేశారు. నేటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఏజెన్సీ టీచర్లు, విఆర్ఒ, విఆర్ఎ, ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, డిప్యూటీ సర్వేయర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఫారెస్ట్ ఆఫీసర్లు, పోలీస్ శాఖ, ఆశ్రమ పాఠశాల అసిస్టెంట్లు, వంట మనిషి, కమాటీ, వాచ్‌మెన్, స్వీపర్లు వివిధ ఉద్యోగాల్లో సుమారు 50 వేల మంది ఆనాటి ఆదివాసీ నిరుద్యోగ యువత ఉద్యోగాల ద్వారా లబ్ధి పొందారు. 1998వ సంవత్సరంలో జి.ఒ నెం. 275ను కొందరు వలసవాద గిరిజనేతరులు అక్రమంగా చట్టవిరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి రద్దు చేయించారు. 1998లో గిరిజన సంక్షేమ పరిషత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 275 జిఒను పునరుద్ధరించాలని ఆదివాసీ సమాజం ఉవ్వెత్తున ఉద్యమాలను ఉధృతం చేశారు. ఆ ఉద్యమాలను చూసిన ఆదివాసులపై అభిమానంతో ఆనాటి జిల్లా కలెక్టర్ గిరిధర్ 275 జిఒ స్థానంలో మరో జిఒను రూపొందించాలని గిరిజన సంక్షేమ శాఖకు సిఫార్స్ చేశాడు. కలెక్టర్ సిఫారసులను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ 275 జిఒ స్థానంలోనే జి.ఒ నెం. 3ను 10- జనవరి- 2000 సంవత్సరం జారీ చేసింది. ఆదివాసీ సమాజంలో ఆదివాసులకు, ఆదివాసులచే విద్యని బోధించడం, నిరుద్యోగాన్ని తొలగించడం ముఖ్యఉద్దేశం. కానీ ఆచరణలో వలసవాదులైన లంబాడీలకే అత్యధిక ఉద్యోగాలు పొందిన చరిత్ర సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. ఫలితంగా ఆదివాసీ సమాజంలో ఉపాధి, ఉద్యోగలు ఇక పగటి కలగానే మారే అవకాశం ఉంది. ఆదివాసులకు 100% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నప్పటికీ సగం చట్టవిరుద్ధంగా వలస వచ్చిన లంబాడీలు దోచుకున్నారు. ఏమాత్రం ఆదివాసులకు ఉపాధి, ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 (2) ప్రకారం వలసవాదులు, గిరిజనేతరులు ఏజెన్సీలో నివసించడానికి అవకాశం లేనప్పుడు అదే ఏజెన్సీలో ఉద్యోగాలు ఎలా చేస్తారో? ఆదివాసులకు ప్రస్తుతం పాలిస్తున్న రాజకీయ పార్టీలు, న్యాయస్థానాలు సమాధానం చెప్పాలి. సుప్రీం కోర్టు సమత జడ్జిమెంట్‌లో ఏజెన్సీలో కూడా ప్రభుత్వాన్ని గిరిజనేతరుడు గానే చూడాలని తీర్పు వెలువరించిన విషయం మర్చిపోయారా..? 2001న జి.ఒ నెం. 3 నీ సమర్థిస్తూ హైకోర్టు ఫుల్ బెంచ్ జడ్జిమెంట్ ఆదివాసులు కనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్‌ను సుప్రీం కోర్టులో గిరిజనేతరులైన బోడ వెంకటేశ్వర్లు, లీలా ప్రసాదులు సవాల్ చేశారు. 2002 సంవత్సరంలో జరిగిన సుప్రీం కోర్టు వాదనలు గిరిజనేతరులకు స్టే ఇచ్చుటకు నిరాకరించింది. సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలాలు చేయడం వల్ల 2000 సంవత్సరం నుండి 2008 వరకు ఏజెన్సీ డీఎస్సీలను యధావిధిగా కొనసాగించారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో 9 జిల్లాలలో సుమారు 2000 వేలకుపైగా ఆదివాసులు ఉపాధ్యాయులుగా నియామకాలు పొందారు. అనంతరం వలసవాదులు, గిరిజనేతరులు కుట్రలు కుయుక్తాలతో జి.ఒ నెం. 3 ను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తే సుప్రీం కోర్టు 22 ఏప్రిల్ 2020న రద్దు చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అందనంత దూరంగా అడవులకు పరిమితం చేసింది. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ హక్కుల కోసం.. ఆత్మగౌరవం కోసం ఆదివాసీ ప్రజలు ఆగ్రహంతో అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో మా ఊర్లో మా రాజ్యం మా ఉద్యోగాలు మాకే కావాలి అంటూ ఆదివాసీ ఐక్య సంఘాల జెఎసి, ఆదివాసీ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీల ఆధ్వర్యంలో మన్యంలో మరో పోరాటానికి సిద్ధమయ్యారు. బందులు, రాస్తా రోకోలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, రైల్ రోకోలతో ఉద్యమ ఆగ్రహ జ్వాలలు అలుముకున్నాయి. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని స్థానిక ఆదివాసులకే ఉద్యోగా అవకాశాలు కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాదు సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పాటిస్తూనే రద్దు అయిన జి.ఒ నం:3ను పునరుద్ధరించేందుకు చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డగా చొరవ తీసుకొని తమ ఆదివాసీ బిడ్డల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అటు ప్రభుత్వం, ఇటు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి తెలంగాణలో జి.ఒ నెం. 3కు పునర్జీవం పొయ్యాలని ఆదివాసీ నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, ఆదివాసీ సమాజం కోరుకుంటుంది.

# తీరం దాటిన వాయుగుండం.. కోస్తా జిల్లాల్లో వర్ష సూచనలు..!



**అమరావతి,:** రాష్ట్ర వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం తీవ్ర వాయుగుండం తీరం దాటిన తర్వాత పశ్చిమ బెంగాల్ - దక్షిణ ఛత్తీస్‌గఢ్ మధ్య ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే 48 గంటల్లో ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ కోస్తా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40-50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగనున్నట్లు కూడా హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలో గాలుల వేగం పెరగవచ్చని, కాబట్టి వేటకు వెళ్లే మత్స్యకారులు రెండు రోజుల పాటు సముద్రంలోకి వెళ్లకూడదని అధికార వర్గాలు హెచ్చరించాయి. ఇకపోతే, ఇప్పటికే రాష్ట్రం మొత్తం మీద నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో వర్షాలు మరింత విస్తృతంగా పడే అవకాశం ఉందని అంచనా. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇది ఇలా ఉండగా పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. దీనితో రాష్ట్రంలోని గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేసారు. ఇప్పటికే వర్షలపై రాష్ట్రంలోని పలు జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి.. అందుకు తగ్గట్టుగా సూచనలు జారీ చేసినట్లు సమాచారం.

## ఉగ్రవాదుల మృతికి సంతాపమా..?! శశిథరూర్ అసంతృప్తి



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ని చేపట్టింది. ఉగ్రవాదంపై.. ఆపరేషన్ సిందూర్‌పై భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు చెప్పాలని మోడీ ప్రభుత్వం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాల్లో ఒక బృందానికి కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ నాయకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ బృందం కొలంబోలో పర్యటించింది. అయితే అక్కడ కొలంబో ప్రభుత్వం భారత్ జరిపిన దాడుల వల్ల హతమైన పాకిస్తాన్ ఉగ్రవాదులకు సంతాపం ప్రకటించిది. ఈ చర్యపై శశిథరూర్ కొలంబో ప్రభుత్వంపై మండిపడ్డారు. ఉగ్రవాదులకు సంతాపం తెలపడమా? అని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని ఆయన వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో.. అందుకు దారి తీసిన పరిస్థితులను కొలంబియా అధికారులకు వివరించడానికి తాను సిద్ధమని థరూర్ స్పష్టం చేశారు. కాగా, ఈ సందర్భంగా ఆయన అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. 'ఉగ్రవాదంపై భారత్ వైఖరి మేము తెలిపన తర్వాత కూడా.. కొలంబియా ప్రభుత్వం పాక్ ఉగ్రవాదులకు సంతాపం ప్రకటించడం చూస్తే.. వారికి పరిస్థితి పూర్తిగా అర్థం కాలేదని తెలియజేస్తోంది. దీనిపై అవగాహన చాలా ముఖ్యం అని అన్నారు.

## దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభం



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలను అమెరికా ఫెడరల్ కోర్టు నిలిపివేయడంతో నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో పరుగులు పెట్టిన సూచీలు నేడు తిరిగి నష్టాల్లోకి జారుకున్నాయి. తొలుత నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ప్రస్తుతం ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. ఉదయం 9 గంటల 25 నిముషాలకు సెన్సెక్స్ 27 పాయింట్ల లాభంతో 81,660 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 19 పాయింట్ల లాభంతో 24,852 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో.. అదానీ పోర్ట్స్, మారుతీ సుజుకీ, ఎటర్నల్, సన్‌ఫార్మా, బజాజ్‌ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ, నెస్లే ఇండియా షేర్లు లాభాల్లో కదలాడుతున్నాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్‌ఎం, టాటా స్టీల్, ఐటీసీ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.84 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,299 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ 500.. 0.40 శాతం, నాస్‌డాక్ 0.39 శాతం, డోజోన్స్ 0.28 శాతం లాభపడ్డాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు బలహీనంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 1.41 శాతం, హాంగ్‌సెంగ్ 1.49 శాతం, షాంఘై 0.28 శాతం నష్టంతో కదలాడుతున్నాయి. ఆస్ట్రేలియన్ ఏఎస్‌ఎక్స్ మాత్రం ఫ్లాట్‌గా ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు గురువారం నికరంగా రూ.884 కోట్ల విలువ చేసే షేర్లు కొనుగోలు చేయగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.4,287 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

## రానున్న 48 గంటల్లో మోస్తరు వర్షాలు ..!



అమరావతి : రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ కోస్తా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్ర వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం. తీవ్ర వాయుగుండం తీరం దాటిన తర్వాత పశ్చిమ బెంగాల్ - దక్షిణ ఛత్తీస్‌గఢ్ మధ్య ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ సమయంలో గంటకు 40 శాతం నుండి 50 శాతం కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీరం వెంబడి ఈదురుగాలులు కొనసాగనున్నట్లు హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలో గాలుల వేగం పెరగవచ్చని, కాబట్టి వేటకు వెళ్లే మత్స్యకారులు రెండు రోజుల పాటు సముద్రంలోకి వెళ్లకూడదని అధికార వర్గాలు హెచ్చరించాయి. ఇప్పటికే రాష్ట్రం మొత్తం మీద నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో వర్షాలు మరింత విస్తృతంగా పడే అవకాశం ఉందని అంచనా. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. దీనితో రాష్ట్రంలోని గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే వర్షాలపై రాష్ట్రంలోని పలు జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, అందుకు తగ్గట్టుగా సూచనలు జారీ చేసినట్లు సమాచారం.

# స్వీయ విధ్వంసక విధానాలు




మొన్న జనవరి నుంచీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలన చూస్తున్నవారికి రేపో మాపో ఆయన మహాద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటారన్న భ్రమలు తొలగిపోయి చాన్నాళ్లయి వుంటుంది. నిన్న మొన్నటి నిర్ణయాల కన్నా ఆయన తాజాగా ప్రకటించిన విధానం ఎంత అధ్వాన్నంగా వున్నదో బేరీజు వేసుకోవటమే ఇప్పుడు మిగిలింది. విద్యార్థుల్ని, వృత్తిగత నిపుణుల్ని భయాందోళనల్లో పడేసే బుధవారం నాటి నిర్ణయం ఈ కోవలోనిదే. చదువుల నిమిత్తం జారీచేసే వీసాలకు సంబంధించిన ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపేస్తూ అమెరికా ప్రభుత్వం తీసు కున్న ఆ నిర్ణయం మన దేశం నుంచి వెళ్లదల్చుకున్న లక్షలమంది విద్యార్థుల్ని అయోమయంలోకి నెట్టింది. ఇందులో బిజినెస్ స్కూళ్లలో చదవదల్చుకుని, చేస్తున్న ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎదురుచూస్తున్నవారు కూడా వున్నారు. ఇప్పటికే వీసా ఇంటర్వ్యూలకు తేదీలు ఖరారైనవారి పరిస్థితి కొంత మేలు. అక్కడ చదువుకునే యోగంవుందో లేదో ఫలానా తేదీకల్లా తెలిసిపోతుందన్న ఆశయినా వారికుంటుంది. కానీ ఇంటర్వ్యూ కోసం ఎదురుచూస్తున్నవారికి తిరిగి ఆ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందో... వుంటుందో, వుండదో తెలియదు. ఎంపిక ప్రక్రియకు అనుసరించబోయే నిబంధనలు అన్ని రకాల వారినీ కలవరపరుస్తున్నాయి. విద్యార్థి వీసాలూ, ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసాల ఇంటర్వ్యూలూ మళ్లీ చెప్పేవరకూ నిలిపేయాలని అమెరికా విదేశాంగ శాఖ తన దౌత్య కార్యాలయాలకూ, కాన్సుల్ కార్యాలయాలకూ ఆదేశాలిచ్చిందన్న కథనాలు గుప్పుమనడంతో అందరూ ఆందోళన పడుతున్నారు. దీనిపై విదేశాంగ శాఖ అర కొర వివరణ ఇచ్చింది. వీసా దరఖాస్తుల స్వీకరణ ఆగదట. వాటి ఇంటర్వ్యూలు ఎప్పుడుంటాయో మాత్రం చెప్పలేదు. క్రమబద్ధంగా సాగే ఇంటర్వ్యూలను ఆపేసి దరఖాస్తుల స్వీకరణ కొనసాగిస్తుంటే అవి ఓ కొలిక్కి వచ్చేందుకు ఎంతకాలం పడుతుంది? ఈ జాప్యం వల్ల యువత విద్యాసంవత్సరం నష్టపోయే ప్రమాదం లేదా? అమెరికాలో మాత్రమే చదవాలనుకున్నవారి సంగతలా వుంచి, అక్కడికెళ్లే అవకాశం రానట్టయితే వేరే దేశంలో ప్రయత్నించాలనుకునేవారి గతేమిటి? అమెరికా సంగతి తేలేసరికి వేరేచోట గడువు ముగిసిపోయే ప్రమాదం లేదా! కుప్పలు తెప్పలుగా వచ్చిపడిన దరఖాస్తులను తాజా నిబంధనలకు అనుగుణంగా జల్లెడ పట్టడానికి ఇప్పుడున్న సిబ్బంది సరి పోతారా? పోనీ అందుకోసం భారీయెత్తున సిబ్బందిని మోహరిస్తారా? వీటికి జవాబు లేదు. సరిగ్గా వీసా ఇంటర్వ్యూలు నిలిపేయటానికి ముందురోజు అమెరికా ప్రభుత్వం భారతీయ విద్యార్థులకు చేసిన హెచ్చరిక గమనిస్తే అక్కడి వాతావరణం ఏమంత మెరుగ్గా లేదని తెలుస్తుంది. ఇప్పటికే అమెరికాలోని విద్యాసంస్థల్లో చదివేవారు తరగతులు ఎగ్గొట్టినా, మధ్యలో విరమించు కున్నా, ఎంపిక చేసుకున్న ప్రోగ్రాంను చెప్పాపెట్టకుండా వదిలేసినా భవిష్యత్తులో వీసాలకు అర్హత కోల్పోతారన్నది దాని సారాంశం. వేరే దేశానికి పోయినప్పుడు అక్కడి నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే. ఉల్లంఘనలను ఎవరూ సమర్థించరు. అత్యధికులు చదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుని అక్కడికి వెళ్తారు. మనుగడకు అవసరమైన డబ్బు సంపాదనపై దృష్టి పెడతారు. ఇది నిబంధనలకు విరుద్ధమే కావొచ్చు... కానీ అలాంటి తప్పులకు సైతం 'పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం' మాదిరి ఏకంగా దేశం నుంచి పంపేయటం ఎంతవరకూ సబబు? దరఖాస్తుదారుల రాజకీయ అభిప్రాయాలేమిటో తెలుసుకునేందుకు వారి సోషల్ మీడియా ఖాతాలు తనిఖీ చేస్తారన్న వార్త చాలామందిని కలవరపరుస్తోంది. ఇన్ని శతాబ్దాల చరిత్రలో విద్యా ర్థులకుండే రాజకీయాభిప్రాయాల వల్ల అమెరికా నష్టపోయింది లేదు. ఆ యూనివర్సిటీల్లో చదువు కున్న మన ప్రముఖుల్లో మన్మోహన్ సింగ్, సుబ్రహ్మణ్యస్వామి, కపిల్ సిబల్, శశిథరూర్, చిదంబరం, రాహుల్‌గాంధీ, జ్యోతిరాదిత్య సింధియా, మహువా మొయిత్రా, సల్మాన్ ఖుర్షీద్, అఖిలేశ్ యాదవ్, జైరాం రమేష్ తదితరులున్నారు. అనేకమంది పేరెన్నికగన్న పారిశ్రామికవేత్తలు, సాఫ్ట్‌వేర్ రంగ నిపుణులు అక్కడ చదివి అక్కడే సంస్థలు స్థాపించి లక్షలమందికి ఉపాధి కల్పించారు. వారి వల్ల అమెరికా బాగుపడిందేగానీ చెడిందెక్కడ? ఈ చరిత్ర ట్రంప్‌కు తెలిసేదెలా? చెప్పేదెవరు? చదువులకైనా, ఉద్యోగాలకైనా అమెరికా వైపు చూడటానికి కారణం అక్కడి స్వేచ్ఛాయుత, వైవిధ్యభరిత సంస్కృతి. ప్రామాణిక విద్య లభించటం, విభిన్నంగా ఆలోచించటానికీ, మెరుగైన ప్రాపంచిక దృక్పథం ఏర్పర్చుకోవటానికీ అవకాశం ఉండటం. పర్యవసానంగా ఎక్కువ లాభ పడింది అమెరికాయే. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో ఆనాటి సోవియెట్‌పై కావొచ్చు, అనంతరకాలంలో చైనాపై కావొచ్చు మేధారంగంలో పైచేయి సాధించేందుకు ఇవన్నీ తోడ్పడ్డాయి. దేశ ఆర్థిక పురో గతిలో చదువుల కోసం వెళ్లినవారి పాత్ర కీలకం. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో వలస ప్రజలూ లేదా వారి సంతతి నెలకొల్పిన సంస్థల వాటా గణనీయం. ఈ సంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఏటా వందల కోట్ల డాలర్లు ఆర్జించి పెడుతున్నాయి. వీటన్నిటినీ విస్మరించి ట్రంప్ ప్రతిదాన్నీ తలకిందులుగా చూస్తున్నారు. తన ప్రియమైన ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాల్లో సాగిన నిరసనోద్యమాలు ఆయనకు ఆగ్రహం తెప్పించినట్టున్నాయి. తప్పుడు నిర్ణయాల వల్ల అంతిమంగా నష్ట పోయేది అమెరికాయే. ఇకపై యువత యూరప్ వైపు దృష్టి సారిస్తారు. ఫలితంగా అమెరికా విశ్వ విద్యాలయాల ఆర్జన పడిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. ఊపిరాడనీయని అక్కడి వాతావరణం చివరకు అందరూ ఆ దేశం నుంచి నిష్క్రమించటానికే దారితీస్తుంది.

# కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ రికార్డ్ డివిడెండ్




గత శుక్రవారం జరిగిన రిజర్వ్ బ్యాంక్ బోర్డు మీటింగ్ 2025 ఆర్థిక సంవత్సరానికి తన లాభాలనుండి కేంద్ర ప్రభుత్వానికి రూ. 2,68,590 కోట్లు రికార్డ్ డివిడెండ్ ప్రకటించింది. ఇదే ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన అత్యధిక డివిడెండ్. విదేశీ మారకద్రవ్య లావాదేవీలు, బ్యాంకులకు ఇచ్చిన అప్పుల మీద వడ్డీ, బంగారం నిల్వల పెరిగిన విలువ ప్రభుత్వ బాండ్ల అమ్మకాలు ఇతర లావాదేవీల ద్వారా రిజర్వ్ బ్యాంక్ లాభాలను సంపాదిస్తుంది. తన నిర్వహణ ఖర్చులు, కంటిన్జెన్సి (అత్యవసర) నిధి అవసరాలు పోను మిగిలిన లాభాల నుండి ప్రభుత్వానికి డివిడెండ్ సొమ్ము బదిలీ చేస్తుంది. గత సంవత్సరం డివిడెండ్‌తో పోల్చినప్పుడు 27 శాతం ఎక్కువ ప్రకటించింది రిజర్వ్ బ్యాంక్. గడిచిన పదేళ్లలో రూ.10,75,589 కోట్లు ప్రభుత్వ ఖజానాకి డివిడెండ్ రూపంలో సమకూర్చింది. ప్రభుత్వానికి ఇదొక బొనాంజా. ప్రభుత్వానికి ఆర్థిక లోటు ఒక సమస్యగా మారిన సందర్భంలో రిజర్వ్ బ్యాంక్ అతి పెద్ద మొత్తాల్లో ప్రకటిస్తున్న డివిడెండ్లు ఒక పెద్ద ఊరట. ఇది ప్రత్యేక వనరుగా కూడా మారింది. కానీ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన డివిడెండ్ల కంటే ప్రభుత్వం డిమాండ్ చెయ్యటం, రిజర్వ్ బ్యాంక్ దాన్ని తిరస్కరించిన సందర్భాలు కూడా లేకపోలేదు. దీనికి పరిష్కారంగా 2019 లో రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ డాక్టర్ బిమల్ జలాన్ నేతృత్వం లోన్ ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ రిజర్వ్ బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ విలువలో 5 నుండి 7.50 శాతం ఉండాలని సిఫారసు చేసింది. కానీ రిజర్వ్ బ్యాంక్ బోర్డు దాన్ని ఐదు శాతంగా ఖరారు చేసింది. అయినా ఇప్పటికీ రిజర్వ్ బ్యాంక్ డివిడెండ్ ప్రకటించిన సందర్భంలో చర్చోపచర్చలు జరుగుతూనే ఉంటాయి. అవి అసందర్భం, అర్థరహితం కాదు. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ నియంత్రణ, కరెన్సీ ముద్రణ, బ్యాంకింగ్ పాలసీల రూపకల్పన, విదేశీ కరెన్సీ నిధుల నిల్వలు లాంటి విధులతో పాటు రిజర్వ్ బ్యాంక్ రెండు అతి ముఖ్యమైన విధులను కూడా నిర్వహిస్తుంది. మొదటిది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బ్యాంకర్. అంటే ప్రభుత్వ లావాదేవీల ఖాతాలను నిర్వహించటంతో పాటు అంతిమ రుణదాత (లెండర్ ఆఫ్ లాస్ట్ రిసార్ట్) పాత్ర ప్రధానం. దేశ ఆర్థిక వ్యవస్థ ఏ కారణాల వల్లనైనా గడ్డు పరిస్థితులలో పడొచ్చు. ఉదాహరణకు ఆర్థిక మాంద్యం ఏర్పడటం, కరోనా లాంటి ఉపద్రవాలు సంభవించడం. అలాంటప్పుడు ప్రభుత్వానికి అదనపు ఆర్థిక వనరులు సమకూర్చే బాధ్యత రిజర్వ్ బ్యాంక్‌దే. రెండవది బ్యాంకులకు బ్యాంకర్ విధి. బ్యాంకింగ్ రంగం కానీ, ఏదైనా బ్యాంక్ దివాలాతీసే పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆర్థిక. వన రులు సమకూర్చి బ్యాంకులను ఆదుకోవడం కూడా అతి ముఖ్యమైన విధి. వీటితోపాటు అంతర్జాతీయంగా విదేశీ మారకద్రవ్య మార్కెట్‌లో ఒడి దుకులవలన నష్టాలు రావచ్చు. దీనికి తగిన వనరులు రిజర్వ్ బ్యాంక్ కు అవసరం. దేశ ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత రంగా లైన పౌల్ట్రీ, చేపల రొయ్యల పెంపకం, సెరికల్చర్ లాంటి రంగాలకు బ్యాం కులు మంజూరు చేసే రుణాలకు నిధులు (రిఫైనాన్స్) నాబార్డ్ సమ కూరుస్తుంది. నాబార్డ్ చట్టం ప్రకారం ఆ నిధులు రిజర్వ్ బ్యాంక్ నాబార్డ్‌కి రిఫైనాన్స్ చెయ్యాలి. ఈ మధ్య కాలంలో అదనపు నిధుల కేటాయింపులు జరగటం లేదు. దీనివలన గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాలకు తగినంతగా రుణాలు బ్యాంకింగ్ రంగం కల్పించలేకపోవటానికి ఇదొక కారణం. అందుకే అనేక మంది ఆర్థిక నిపుణులు రిజర్వ్ బ్యాంక్ లాభాల నుంచి ప్రభుత్వానికి డివిడెంట్‌కంటే కంటిన్జెన్సీ ఫండ్‌కి కేటాయిపులు ఇంకా పెరగాలని అభిప్రాయ పడుతున్నారు.

# 'ఊరి బడి'ని కాపాడుకోవాలి



బడి అంటే కేవలం చదువే కాదు, మన జీవితాల పునాది. అది మన ఊరి ప్రగతికి తొలి మెట్టు. ఒక చెరిగి పోని చరిత్ర. ఊరి ప్రజల ఉమ్మడి ఆస్తి. తరతరాలను జ్ఞానం తో తలెత్తుకునేలా చేసే ఊరి వారసత్వ చిహ్నాలు పల్లె బడులు. మన ఊరి పిల్లల్ని ఉన్నత శిఖరాలకి పంపుతున్న విజయ సోపానాలు. మనందరి సామాజిక ప్రగతికి చెరగని గురుతులు. అలాంటి ప్రభుత్వ పాఠశాలలు నేడు నిర్వీర్యమై పోతుంటే చూస్తుఊరుకోవడం సరికాదు. వాటిని కాపా డుకుని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉన్నది. ముందుగా దీనికి సర్కార్ విద్యారంగానికి అత్యున్నత ప్రాధా న్యత నివ్వాలి. ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగేలా బడులను తీర్చిదిద్దాలి.వాస్తవంగా ప్రయివేటు పాఠశాలలు కూడా లాభాలను ఆశించకుండా సేవా కార్యక్రమంలో భాగంగానే వుండాలి, కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ధనార్జనే ధ్యేయంగా యాజమాన్యాలు పనిచేస్తున్నాయి. ఒకప్పుడు ఉన్నత, మధ్య తరగతి ,పేద వర్గాల వాళ్లందరూ ఒకే ఊరి లోని ఆరకొర మౌలిక వసతులు ఉన్నా సర్కారు బడుల్లోనే చదువుకున్నారు. ఎంతో మంది కలెక్టర్లు , లాయర్లు , ఇంజ నీర్లు, డాక్టర్లు అయ్యారు.ప్రభుత్వాలని ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులుగా అత్యున్నత స్థాయి పదవు లను అధిరోహించారు. అలాచూస్తే ప్రభుత్వ పాఠశాలలే నిజమైన పేదల ప్రగతికి నిలయాలుగా ఉపయోగపడ్డాయి. అయితే గత కొన్నేండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువు నాణ్యంగా ఉండదని, అరకొర సౌకర్యాలు ఉంటాయనే ఒక దుష్ప్రచారం కొనసాగుతున్నది. సమస్యలు ఉండొచ్చు గాక, వాటిని పరిష్కరించేందుకు తల్లిదండ్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. అది మన బాధ్యతగా, పిల్లల భవిష్య త్తుకు పునాదిగా ఆలోచించాలి. కానీ ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రయివేటులో తమ పిల్లలను చేర్పించడం వల్ల అధిక ఫీజులతో నష్టపోవడమే. తమ పిల్లల చదువుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకునే స్వేచ్ఛ తల్లి దండ్రులు ఉంటుంది. నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో ఏండ్లుగా టీచర్ వృత్తి లక్ష్యంగా కష్టపడి పరీక్షలు రాసి ఉద్యో గాలు సాధించిన అత్యున్నత బోధనా నైపుణ్యం గల టీచర్లు ఉన్నప్పటికీ వారిని వినియోగించుకోవడం లేదు. వారి జ్ఞానాన్ని ఎల్లప్పుడూ పిల్లలకి అందించటానికి సిద్ధంగా ఉన్నా ప్రయివేటులో ఇంటర్, డిగ్రీ పాసై చదువుల్ని బోధించే వారి వెంట పడుతున్నారు. ఇది బాధాకరం. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అది సర్కార్ కు అనేక సూచనలిచ్చింది. దాని సిఫార్సుల మేరకు విద్యకు బడ్జెట్‌ను కూడా పెంచాల్సిన అవసరం ఉన్నది. మారుతున్న తరానికి టెక్నాలజీకి అనుగుణంగా పిల్లలకి కంప్యూటర్‌లని స్కూళ్లలో ఏర్పాటు చేయడం, ప్రొజెక్టర్, డిజిటల్ బోర్డు లను ఉపయోగించడం, ప్రయివేటుకు దీటుగా డిజిటల్ క్లాసులు చెప్పడం, బట్టి చదవులు కాకుండా పిల్లలకు అవసర మయ్యే లా బోధనకు ప్రభుత్వం కూడా పూనుకోవడం మంచి విషయమే.అయితే, ఇది పూర్తి ఆచరణలోకి, అన్ని పాఠ శాలల్లో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తల్లి దండ్రుల్లో ఒక నమ్మకాన్ని కలిగించాలి. అలాగే మీ బిడ్డలు మీ ఊర్లో, మీకు దగ్గరలో వుండి చదువుకుంటే, మంచి కుటుంబ విలువలు నేర్చుకోవడంతో పాటు మానసిక ఆనం దంలో చదువుల్లో రాణిస్తారన్నది తల్లిదండ్రులు ఆలో చించాలి. ఆర్థికంగా ఉన్నవారు లక్షల రూపాయల ఫీజులు కట్టి వారి పిల్లల్ని ప్రయివేటులో చేర్పిస్తారు. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లడంతో సామాన్యులు సైతం అదే దారి పడుతున్నారు. అప్పులు చేసి ఫీజులు కడు తున్నారు. తలకు మించిన ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. సర్కార్ బడి తల్లిఒడి లాంటిది. అది మనందరి బడి. ఒకప్పుడు ఊరి బడిలో చదువుకుని, జ్ఞానఫలాలు అందు కుని ఏదో ఒకరకంగా చాలామంది మంచి స్థాయిల్లో ఉన్న వారున్నారు. వారందరిని గుర్తుచేసుకోవాలి. ఇప్పుడు అం దరం అప్పటి చదువుకి ఎంతోకొంత తిరిగి బడికి చెల్లిం చాల్సిన సమయమిది. బడికి ఇవ్వటమంటే సమాజానికి ఇస్తున్నట్లే (గివ్ బ్యాక్ టు సొసైటీ), మన మాటలో అయితే పుట్టిన ఊరు, చదివిన బడి రుణం తీర్చుకోవటం అన్న మాట. అది ఏ విధంగానైనా కావచ్చు, ఆర్థిక సాయం,లేదా జ్ఞాన నైపుణ్యం పిల్లలకి నేర్పించటం అవ్వచ్చు.అంతేకాదు, మీ ఊరి పిల్లలని బడిలో చేర్పించటానికి మీ విలువైన సమ యాన్ని కూడా ఇవ్వచ్చు. అలా ప్రజలందరి సహకారంతో మళ్లీ మనఊరి బడి చిగురించేందుకు తోడ్పాటునందించాలి.

